కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..
వీక్షించండి చానల్
NS99 CHANNEL
దగా స్థానంలో నిగా వేసే చానల్

దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

నీలగిరి శంఖారావం

సమగ్ర సమాచార దర్శిని

తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ సంపుటి :05 సంచిక :172 ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ గురువారం 29-10-2026 పేజీలు : 4 వెల : రూ. 3/-

‘చలో ఢిల్లీ పై రూట్ మార్చిన కాంగ్రెస్!

హైదరాబాద్,ఢిల్లీ వేదికగా నరేంద్ర మోదీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నవంబర్?1న తలపెట్టిన ‘ఓట్ బచావో.. దేశ్ బచావో’ ర్యాలీని బీజేపీ ప్రభుత్వం ముందే అడ్డుకోవాలని భావించిందా? తెలంగాణ నుంచి తరలివచ్చే భారీ జనసందోహాన్ని చూసి కమలనాథుల్లో వణుకు మొదలైందా? అంటే గాంధీ భవన్ వర్గాలు అవుననే చెబుతున్నాయి. నవంబర్ 1న దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో నిర్వహించనున్న మెగా నేషనల్ ర్యాలీని ఎలాగైనా నీరుగార్చేందుకు కేంద్రం తెరవెనక తీవ్ర కుట్రలకు తెరలేపిందని కాంగ్రెస్?నేతలు ఆరోపించారు. చివరి నిమిషంలో ప్రత్యేక రైళ్లకు అనుమతులు ఇవ్వకుండా నిరాకరించి అడ్డంకులు సృష్టించిందని మండిపడ్డారు. ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించినా ప్రత్యామ్నాయ మార్గాల్లో దాదాపు 10వేల మంది క్యాడర్‌ను తరలించి తీరుతామని టీపీసీసీ ‘ప్లాన్ బీ’తో రచించింది.

రైల్వే అనుమతులు రద్దు

రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దాదాపు 10 వేల మందికి పైగా ముఖ్య నేతలు, కార్యకర్తలను రాంలీలా మైదానానికి తరలించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం తొలుత ప్రత్యేక రైళ్లను బుక్ చేయాలని నిర్ణయించింది. దీనికోసం రైల్వే నిబంధనల ప్రకారం అన్ని ప్రక్రియలు పూర్తి చేసేందుకు సిద్ధమైనా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన తీవ్రమైన రాజకీయ ఒత్తిళ్లతో రైల్వే శాఖ అనుమతి ఇవ్వడానికి ససేమిరా అన్నట్టు కాంగ్రెస్?నేతలు పేర్కొంటున్నారు. ఈ పరిణామల నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్?, వాకిటి శ్రీహరి మంగళవారం హుటాహుటిన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి జిల్లా నుంచి రెండు స్లీపర్ బస్సుల్లో తరలించేలా ఆర్టీసీ తో పాటు ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు.కొందరు నేతలు చాకచక్యంగా సికింద్రాబాద్, కాజీపేట, నాంపల్లి స్టేషన్ల నుంచి ఢిల్లీకి నడిచే రెగ్యులర్ సూపర్



ఫాస్ట్ రైళ్లలో(తెలంగాణ, దక్షిణ, రాజధాని, సంపర్క్ క్రాంతి) పెద్ద సంఖ్యలో సాధారణ టికెట్లు, బెర్త్‌లను ముందుగానే బుక్ చేసుకున్నారు. దీంతో నాలుగువేల మంది కార్యకర్తలు ఈనెల 29, 30 తేదీల్లో విడతల వారీగా బయలుదేరి వెళ్లనున్నారు. మహారాష్ట్ర సరిహద్దు జిల్లాలైన ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ శ్రేణులు వందలాది సొంత కార్లు, క్రూయిజర్ వాహనాలతో ఎన్‌హెచ్-44 మీదుగా భారీ కాన్వాయ్‌లుగా తరలేందుకు సమాయత్తమయ్యారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు అక్టోబర్ 31 నాటికి విమానాల్లో నేరుగా ఢిల్లీకి చేరుకోనున్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఎంతగా అడ్డుకున్నా; రైళ్లను రద్దు చేసినా అంతకు రెట్టింపు కసితో రాంలీలా మైదానాన్ని కాంగ్రెస్ శ్రేణులతో నింపివేస్తామని, కేంద్రానికి ఢిల్లీ వేదికగా గట్టి సమాధానం చెబుతామని అధికార పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వైఎస్ షర్మిల ఆహ్వానం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులను ఏపీసీసీ (ంఖఅఅ) అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల దంపతులు బుధవారం హైదరాబాద్‌లోని ‘ప్రజాభవన్’లో కలిశారు. ఈ సందర్భంగా తమ కుమార్తె వివాహానికి తప్పక హాజరుకావాలని కోరుతూ వారికి పెళ్లి శుభలేఖను అందజేసి, ఆత్మీయంగా ఆహ్వానించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైద్యరంగం నిర్వీర్యం



కోరుట్ల అక్టోబర్ 28 : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైద్య, ఆరోగ్యం పూర్తిగా నిర్వీర్యమైంది అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. అంగట్లో అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని ఉన్న చందంగా ప్రభుత్వ దవాఖానలు మారిపోయాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అధునాతన దవాఖానలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ వంద పడకల ఏరియా హాస్పిటల్‌ను బుధవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు దవాఖానలోని ప్రధాన విభాగాలైన డయాలసిస్ సెంటర్, ఇన్ పేషంట్, ప్రసూతి విభాగం, ఆపరేషన్ థియేటర్, చిన్నపిల్లల వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే రోగులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్న వైద్యుల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దవాఖాన వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. దవాఖానకు వచ్చే రోగులతో స్నేహ పూర్వకంగా వ్యవహరించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచనలు చేశారు. సిబ్బంది తక్కువగా ఉన్నారని, సాకులు చెప్పవద్దని, అంకిత భావంతో పని చేయాలని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో వైద్య ఆరోగ్య రంగం అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు. కోరుట్ల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌ని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రూ. 14 కోట్ల వ్యయంతో వంద పడకల దవాఖానగా ఆధునికరించడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో 100 పడకల హాస్పిటల్ ఇప్పుడు ప్రాథమిక హాస్పిటల్ కన్నా దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. అధునాతన హాస్పిటల్‌ల భవనంలో కోట్లాది రూపాయలు వైద్య పరికరాలు తుప్పు పట్టి పోతున్నాయన్నారు.దవాఖానలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని,ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హాస్పిటల్‌కు అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిబ్బందిని నియమించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు దారిశెట్టి రాజేష్, పహీం, మహేష్, నరేష్, సురేందర్, వసీం, తదితరులు ఉన్నారు.

అర్నబ్ తుఫాన్ విధ్వంసం అంతా ఇంతా కాదు..ఆంధ్రప్రదేశ్ తీరం కకావికలం



అమరావతి,ఊహించినట్టే.. బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నబ్ తుఫాన్ విధ్వంసాన్ని సృష్టించింది. ఈ వేకువ జామున 2:30 నుంచి 3 గంటల సమయంలో నరసాపురం- యానాం సమీపంలో తీరాన్ని తాకిన తుఫాన్ తీవ్రత అంచనాలకు మించిన స్థాయిలో కనిపించింది. ఉత్తరాంధ్ర, కోస్తా తీరం మొత్తం అల్లకల్లోలమైంది. భారీగా కోతకు గురైంది. అనేక చోట్ల సముద్రం కొన్ని మీటర్ల పాటు ముందుకు చొచ్చుకొచ్చింది. కోస్తా జిల్లాలకు కంటి మీద కునుకులేకుండా చేసింది.ఈ తుఫాన్ తీరాన్ని దాటే సమయంలో 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచాయి. తీరంలో అలలు 1.5 నుంచి 2.5 మీటర్ల ఎత్తువరకు ఎగిసిపడ్డాయి. ల్యాండ్ ఫాల్ ప్రక్రియ మూడు గంటల పాటు కొనసాగుతుందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. తుఫాన్.. తీరానికి సమీపించిన సమయంలో దాని వేగం మందగించింది. గంటకు మూడు కిలోమీటర్ల వేగంతో కదిలింది. కేటగిరి 3 గా గుర్తించింది ఐఎండీ. తీరాన్ని తాకిన తర్వాతా భారీ వర్షాలు, ఈదురుగాలుల ప్రభావం కొనసాగుతుందనిడీ పేర్కొంది.దీని ధాటికి కాకినాడ జిల్లా చివురుటాకులా వణికిపోయింది. జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడ్డాయి. కొన్ని చోట్ల భారీ వృక్షాలు సైతం నేలకొరిగాయి. కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో గంటకు 125-135కిమీ వేగంతో ఈదురుగాలులు నమోదైనట్లు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. పోలవరం, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో ఈదురుగాలుల తీవ్రత అధికంగా కనిపించింది. ఆయా జిల్లాల్లో భారీ వర్షాలు పడ్డాయి. ఉక్కిరిబిక్కిరికి గురి చేశాయి. అనేక ప్రాంతాల్లో అంధకారం ఏర్పడింది.మచిలీపట్నంలోని డాప్లర్ వెదర్ రాడార్ ద్వారా ఈ తుఫాన్ కదలికలను ఐఎండీ పర్యవేక్షించింది. తీరం దాటే ఈ ప్రక్రియ రాబోయే కొన్ని గంటల పాటు కొనసాగనుందని స్పష్టం చేసింది. కాకినాడ, యానాం, బాపట్ల, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చెట్లు నేలకూలాయి. విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. కాకినాడ వీధులు జలమయం అయ్యాయి. ఈదురుగాలుల ధాటికి ఇళ్లపైకప్పులు ఎగిరిపోయాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ఇళ్లల్లోకి వర్షపు నీరు ప్రవహించింది.కాకినాడ శివార్లలోని పగడాలపేట తుఫాన్ తీవ్రతకు భారీగా నష్టపోయింది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా తీర ప్రాంతవాసులను ఇక్కడి పునరావాస కేంద్రాలకు తరలించారు. వాటిల్లో కూడా వర్షపు నీరు చేరినట్లు సమాచారం అందింది. అటు విశాఖపట్నంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. భారీ చెట్లు కూకటి వేళ్లతో సహా నేలకూలాయి. వాటిని ఎన్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగిస్తూ వచ్చారు.తుఫాన్ ప్రభావంతో ఉత్తరాంధ్ర, కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు పడుతోన్నాయి. వీటి తీవ్రత.. విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, పోలవరం, కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలపై అధికంగా ఉంటోంది. దక్షిణ కోస్తా తీరంపైనా తుఫాన్ ప్రభావం పడింది. ఇక్కడ సముద్రం అల్లకల్లోలంగా మారింది.

ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రావద్దు.. అధికారులకు సీఎం కీలక ఆదేశాలు

హైదరాబాద్, నీటి నాణ్యతపై రాజీ పడొద్దని అధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో ఎస్టీపీలు, ట్రీటెడ్ వాటర్‌పై సీఎం ఈరోజు (బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, టీజీఎన్‌పీడీసీఎల్ ఎండీ జితేశ్ వి. పాటిల్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి హాజరయ్యారు. ట్రీటెడ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఏఐ టెక్నాలజీని వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు.

స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి..

ప్రతి ప్లాంట్ దగ్గర స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. ఈ ప్లాంట్లపై హైడ్రా మానిటరింగ్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లో ల్యాండ్‌స్కేప్‌లు, రోడ్ క్లీనింగ్‌కు ట్రీటెడ్ వాటర్‌ను మాత్రమే వాడాలని సూచించారు. సెక్రటేరియట్, సీఎం కార్యాలయం ల్యాండ్‌స్కేప్‌లతో పాటు పబ్లిక్ పార్కుల్లో కూడా ట్రీటెడ్ వాటర్‌ను వినియోగించాలని నిర్దేశించారు. రైల్వే డిపార్ట్‌మెంట్‌తో పాటు మెట్రో రైల్‌ను కూడా ఈ పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇతర అవసరాల కోసం వందశాతం ట్రీటెడ్ వాటర్‌ను వాడాల్సిందేనని.. దీన్ని తప్పనిసరి చేయాలని ఆదేశించారు.

ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలి..

ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలని.. దీనిపై విస్తృత ప్రచారం



కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ వాటర్ కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రీటెడ్ వాటర్‌నే వినియోగించాలని.. భవన నిర్మాణ అనుమతుల సమయంలోనే ఈ నిబంధనను విధించాలని మార్గనిర్దేశం చేశారు. ట్రీటెడ్ వాటర్ ప్లాంట్లను సోలార్ పవర్‌తో నడిపే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రైవేట్ ఎన్‌టీపీలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించాలి..

డేటా సెంటర్లకు కూడా ట్రీటెడ్ వాటర్‌ను అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ వరకు ఆదేశాలు అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చర్యలు ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని హుకుం జారీ చేశారు. మంచి నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన : కేటీఆర్

హైదరాబాద్: మూసీ ప్రక్షాళనకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి కార్తీక్ రెడ్డిలను హౌస్ అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలను నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేస్తూ ప్రకటన విడుదల చేశారు.

ఎమర్జెన్సీ తరహా పాలన అంటూ విమర్శలు

ప్రతిపక్ష నేతలను హౌస్ అరెస్ట్ చేయడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎమర్జెన్సీ రోజుల పాలనను గుర్తు చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనే హక్కును అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ గొంతు నొక్కేందుకు చేసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు.

రైతులకు పరిహారం ఎక్కడ?

రాష్ట్రంలో కురువు పరిస్థితులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఎండిపోయిన పంటలకు ఎకరాకు కనీసం రూ.50 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు సహాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అన్నదాతలను ఆదుకోవాల్సిన సమయంలో మూసీ ప్రక్షాళనకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేయాలని యోచించడం ఏమిటని ప్రశ్నించారు.

మూసీ ప్రాజెక్టుపై తీవ్ర ఆరోపణలు

మూసీ ప్రక్షాళన పేరుతో భారీగా నిధులు ఖర్చు చేయాలన్న ప్రభుత్వ ప్రణాళిక వెనుక దురుద్దేశాలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పేరుతో లక్షలాది కుటుంబాల ఇళ్లను కూల్చివేసి, రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు పెద్దపీట వేయాలని చూస్తున్నారని విమర్శించారు. అయితే, ఇవి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేసిన ఆరోపణలు మాత్రమే.

తెలంగాణ కరవు మండలాల జాబితాపై బండి సంజయ్ తీవ్ర విమర్శలు!



హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన కరవు మండలాల జాబితాపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జాబితా పూర్తిగా అశాస్త్రీయంగా, పక్షపాత ధోరణితో రూపొందించబడిందని ఆయన ఆరోపించారు. కేవలం మొక్కుబడిగా ఈ ప్రక్రియను ముగించారని, దీనివల్ల నిజమైన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు.

కరీంనగర్ నియోజకవర్గానికి అన్యాయం

ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటరీ పరిధిలోని ప్రాంతాలకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని బండి సంజయ్ ఆరోపించారు. 35 శాతం వరకు వర్షపాతం లోటు ఉన్న మండలాలను కూడా కరవు జాబితాలో చేర్చకపోవడం ప్రభుత్వ కక్షసాధింపు చర్యగా ఆయన అభివర్ణించారు. హుస్నాబాద్, వేములవాడ, సిరిసిల్ల, మానకొండూరు, చొప్పదండి మరియు హుజూరాబాద్ నియోజకవర్గాల్లో నెలకొన్న తీవ్రమైన కరవు పరిస్థితులు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

తాగునీరు, సాగునీటి సమస్యలపై ఆందోళన

పంట పొలాలు పూర్తిగా బీడుగా మారుతున్నాయని, ప్రజలు తాగునీటి ఎద్దడితో అల్లాడిపోతున్నారని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపరిహారం చెల్లించకుండా తప్పించుకునేందుకే ఉద్దేశపూర్వకంగానే కరీంనగర్ ప్రాంతాన్ని విస్మరించారని ఆయన నిలదీశారు. క్షేత్రస్థాయిలో అధికారులు స్వయంగా పర్యటించి, రైతులతో మాట్లాడితేనే కరవు తీవ్రత నిజంగా ఏ స్థాయిలో ఉందో స్పష్టంగా తెలుస్తుందని హితవు పలికారు.

శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

కరవు మండలాలను ఏ ప్రాతిపదికన, ఏ గణాంకాల ఆధారంగా గుర్తించారో స్పష్టం చేస్తూ ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి సంబంధించిన వర్షపాతం లోటు, సాగు విస్తీర్ణం, పంట నష్టం, భూమిలో తేమ వంటి అంశాలను విడివిడిగా పరిశీలించి అర్హులైన అన్ని మండలాలను కొత్త జాబితాలో చేర్చాలని కోరారు.

రాజకీయాలు పక్కనపెట్టాలని హెచ్చరిక

ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రైతాంగాన్ని ఆదుకునే నిర్ణయాలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. ఒకవేళ ప్రభుత్వం ఇదే ధోరణిని కొనసాగిస్తే, రైతుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు.



సంపాదకీయం

గురువారం 29-10-2026

ఫెడరల్ ఫ్రంట్ సాధ్యమేనా

జాతీయ రాజకీయాల్లో కాంగ్రెసేతర, బీజేపీయేతర ప్రత్యామ్నాయ శక్తులను ఒకే తాటిపైకి తెచ్చేందుకు భారత రాష్ట్ర సమితి అధినేత కే.చంద్రశేఖర్ రావు మళ్లీ వేగంగా పావులు కదుపుతున్నారని కేటీఆర్ సంకేతాలు ఇచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి నియంత్రణను, దర్యాప్తు సంస్థల దూకుడును ఎదుర్కొనేందుకు ఒక పటిష్టమైన ఫెడరల్ ఫ్రంట్ లేదా రీజినల్ అలయన్స్ అవసరమనే చర్చను బీఆర్ఎస్ తిరిగి తెరపైకి తెచ్చింది. ముఖ్యంగా ఏపీలో అధికారం కోల్పోయిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ , ఉత్తరప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ లాంటి బలమైన ప్రాంతీయ దిగ్గజాలతో మళ్లీ టచ్‌లోకి వెళ్లేందుకు గులాబీ దళపతి గ్రౌండ్ వర్క్ సిద్ధం చేస్తున్నట్లు పొలిటికల్ సర్కిళ్లలో చర్చ సాగుతోంది.ఈ ప్రాంతీయ కూటమి ప్రయత్నంలో కేసీఆర్‌తో కలసి రావడానికి ఏ పార్టీకి ఎంతవరకు సానుకూలత ఉందనేది ఇప్పుడు ఆసక్తికరమైన అంశం. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, కేసీఆర్‌కు మధ్య మొదటి నుంచి సత్సంబంధాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ అధికారం కోల్పోయాక, అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్, బీజేపీల ఉమ్మడి రాజకీయ ఒత్తిడి పెరిగిన తరుణంలో జగన్-కేసీఆర్‌లు ఒకరికొకరు మద్దతుగా నిలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి ఎదురవుతున్న ఒత్తిళ్లను తట్టుకోవడానికి, పార్లమెంట్ పరిధిలోనూ ప్రాంతీయ బలాన్ని ప్రదర్శించడానికి ఈ ఇద్దరు నేతలు ఒకే వేదికపైకి రావడం ఇరు పార్టీలకు రాజకీయంగా ఊరటనిచ్చే అంశం. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ, ఈ థర్డ్ ఫ్రంట్ మోడల్‌కు ప్రధాన భాగస్వామిగా మారే అవకాశాలు ఉన్నాయి. జాతీయ స్థాయిలో కలస్తున్నా.. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ నేతలు మమతా బెనర్జీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా లేరు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ తన పెద్దన్న పాత్రను రుద్దడాన్ని దీదీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. ప్రాంతీయ పార్టీల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి, అలాగే బెంగాల్ వేదికగా కేంద్ర ప్రభుత్వంతో సాగిస్తున్న పోరాటంలో ప్రాంతీయ మిత్రుల మద్దతు పొందేందుకు మమత-కేసీఆర్‌ల వ్యూహాలు సులువుగా సరిపోతాయి. గతంలో కూడా కేసీఆర్ కలకత్తా వెళ్లి మమతా బెనర్జీతో జరిపిన భేటీలు, ఆ తర్వాత రూపొందించిన ఫెడరల్ ఫ్రంట్ కార్యాచరణ ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది.ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ కూడా కాంగ్రెస్‌పై పూర్తిగా ఆధారపడటానికి సిద్ధంగా లేరు. ఎస్పీకి ఉన్న యాదవ-ముస్లిం ఓటు బ్యాంకును కాపాడుకుంటూనే, జాతీయ స్థాయిలో బీజేపీని ఢీకొట్టేందుకు బలమైన ప్రాంతీయ నాయకత్వాన్ని ఆయన కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించబోతున్నారంటూ కేటీఆర్ చేసిన ప్రకటన తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బలహీనపడుతోందని, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ వైఫల్యాలు దేశంలో మరో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరాన్ని తెస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలను సమన్వయం చేస్తూ కీలక పాత్ర పోషిస్తారన్న సంకేతాలు బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపుతున్నాయి.కొంతకాలంగా జాతీయ స్థాయిలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. కేంద్రంలో అధికార బీజేపీ సంకీర్ణ కూటమిపై ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండీ' కూటమిలో సమన్వయ లోపాలు బయటపడుతున్నాయి. దీంతో జాతీయ స్థాయిలో కాంగ్రెసేతర, బీజేపీయేతర ప్రత్యామ్నాయం కోసం ప్రాంతీయ పార్టీలు చూస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ రాజకీయ శూన్యతను భర్తీ చేసేందుకు కేసీఆర్ తన అనుభవం, జాతీయ రాజకీయాలపై ఉన్న పట్టును ఉపయోగించుకోవాలని వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రాంతీయ ఆత్మగౌరవ నినాదంతో ఇతర ప్రాంతీయ పార్టీలను ఏకం చేసే దిశగా తెరవెనుక కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం.కేటీఆర్ చేసిన ఈ ప్రకటన వెనుక కేవలం ఢిల్లీ పీఠాన్ని ప్రభావితం చేయడమే కాదు.. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత కొంత నైరాశ్యంలో ఉన్న కేడర్‌ను ఉత్తేజపరచడానికి ఇదొక స్ట్రాటజీ అయి ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కేసీఆర్ జాతీయ స్థాయిలో మళ్లీ చక్రం తిప్పుతారనే ప్రచారం మానసిక స్థైర్యాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. అలాగే, రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే నినాదంతో శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేసే ప్లాన్ ఇది.అఖిలేష్ పాల్గొనడం, రైతు సమస్యలు, ఫెడరలిజంపై ఒకే విధమైన విధానాలను పంచుకోవడం వల్ల కేసీఆర్ పిలుపునిస్తే కలసి నడిచే ప్రధాన నాయకులలో అఖిలేష్ యాదవ్ ముందువరుసలో ఉంటారని భావించవచ్చు. ఒడిశాలో సుదీర్ఘకాలం పాలించి ఇటీవల ప్రతిపక్షంలోకి వచ్చిన బిజూ జనతాదళ్ అధినేత నవీన్ పట్నాయక్ వైఖరి ఇక్కడ చాలా కీలకమైనది. గతంలో సమాన దూరం పాటించిన బీజేడీ, ఇటీవల ఒడిశాలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఎన్డీయేతో సంబంధాలను పూర్తిగా తెంచుకుంది. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రాంతీయ నిధుల సాధన కోసం కఠిన వైఖరి అవసరమని భావిస్తున్న నవీన్ పట్నాయక్, కేంద్రానికి కౌంటర్ ఇచ్చేందుకు ఈ ప్రాంతీయ వేదికకు మద్దతిచ్చే అవకాశాలను కొట్టిపారేయలేమని అంటున్నారు. ప్రాంతీయ పార్టీలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తేవడం వెనుక ఉన్న ముఖ్య ప్రణాళిక రాజకీయ రక్షణ . నిధుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వ వివక్షను ప్రశ్నించడం, సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థల వాడకంపై ఉమ్మడిగా పార్లమెంట్ లోపల, బయటా నిరసనలు తెలపడం ద్వారా కేంద్రంపై తీవ్ర రాజకీయ ఒత్తిడి తెవచ్చని వీరు లెక్కలు వేస్తున్నారు. ఒకవేళ కేసీఆర్ అనుకున్నట్లుగా ఈ ప్రాంతీయ దిగ్గజాలందరినీ ఒకే వేదికపైకి తీసుకురాగలిగితే, జాతీయ స్థాయిలో మూడో కూటమి మళ్లీ కీలకమైన శక్తిగా అవతరించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

జెడ్పీ ఎన్నికల్లో వారసులొస్తున్నారు...



విశాఖపట్టణం, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా పరిషత్ ఎన్నికలు రాజకీయ వారసులకు వేదికగా మారుతున్నాయి. భవిష్యత్తులో ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఎదగాలని ఆశిస్తున్న పలువురు నేతల కుటుంబ సభ్యులు జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే రాజకీయాల్లో కీలక పదవులు చేపట్టిన నాయకులు తమ కుటుంబ సభ్యులను ఎన్నికల బరిలోకి దింపడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా అధికార కూటమి పార్టీల్లో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తుండటంతో, ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న ద్వితీయ శ్రేణి నాయకుల్లో అసంతృప్తి పెరుగుతోందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోందిజిల్లా పరిషత్ అధ్యక్ష పదవిని భవిష్యత్తు రాజకీయాలకు పునాదిగా భావిస్తున్న పలువురు నేతలు తమ కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని ప్రయత్నిస్తున్నారు. మరోవైపు వైసీపీలోనూ పలువురు నాయకుల వారసులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే పార్టీ ఉనికిని కాపాడుకోవడం, స్థానికంగా తమ బలాన్ని నిలబెట్టుకోవడం కూడా ఈ పోటీ వెనుక కారణాలుగా విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఉత్తరాంధ్రలోని విజయనగరం జిల్లాలో జడ్పీ అధ్యక్ష పదవిపై ఆసక్తికరమైన పోటీ కనిపిస్తోంది. సీనియర్ నేత, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు కోడలితోపాటు, మాజీ జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్ర, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు కుమార్తె చంద్రకళ నామినేషన్లు దాఖలు చేశారు. వైసీపీకి చెందిన మాజీ మంత్రి బొత్స కుటుంబ సభ్యులు కూడా నామినేషన్లు వేయడంతో పోటీపై ఉత్కంఠ నెలకొంది.అనకాపల్లిజిల్లాలోనూ కుటుంబ రాజకీయాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు భార్య అరుణ, కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ భార్య సత్యవతి, జనసేన నేత సుందరపు సతీష్ భార్య జడ్పీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కుమార్తె తేజస్వి కూడా నామినేషన్ వేశారు.గోదావరి జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గొల్లపల్లి అమూల్య పోటీలో ఉండగా, కాకినాడలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేరు తెరపైకి వచ్చింది. పశ్చిమగోదావరి జిల్లాలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ కుమారుడు పితాని వెంకట్, ఏలూరులో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కుమార్తె నవ్య, మాజీ ఎంపీ మాగంటి బాబు సతీమణి పద్మావతి పోటీకి సిద్ధమయ్యారు.రాయలసీమలోనూ వారసుల సందడి పెరిగింది. సత్యసాయి జిల్లాలో పరిటాల శ్రీరామ్, నంద్యాల జిల్లాలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు రాజారెడ్డి, కర్నూలులో కేఈ ప్రభాకర్ కుమారుడు రుద్రఫణి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ పరిణామాలతో పార్టీ కోసం చాలాకాలంగా పనిచేస్తున్న నాయకుల్లో తమకు అవకాశాలు తగ్గిపోతాయనే ఆందోళన నెలకొంది. కొత్త పదవులు వస్తాయని ఆశించిన వారికి కుటుంబ రాజకీయాలు అడ్డంకిగా మారుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నేతలు తమ జిల్లాల్లో రాజకీయ పట్టు నిలబెట్టుకోవడానికి వారసులను ముందుకు తీసుకొస్తుండగా, మరికొందరు భవిష్యత్తులో మంత్రి పదవులు పొందేందుకు పార్టీ నాయకత్వంపై ఒత్తిడి పెంచే వ్యూహంలో ఉన్నారని చర్చ సాగుతోంది. అయితే చివరకు ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆయా పార్టీల అధిష్టానాల నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది.

రీ ఎంట్రీపై ఊహాగానాలు

హైదరాబాద్,బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించబోతున్నారంటూ కేటీఆర్ చేసిన ప్రకటన తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బలహీనపడుతోందని, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ వైఫల్యాలు దేశంలో మరో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరాన్ని తెస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలను సమన్వయం చేస్తూ కీలక పాత్ర పోషిస్తారన్న సంకేతాలు బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపుతున్నాయి. కొంతకాలంగా జాతీయ స్థాయిలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. కేంద్రంలో అధికార బీజేపీ సంకీర్ణ కూటమిపై ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండీ' కూటమిలో సమన్వయ లోపాలు బయటపడుతున్నాయి.

కీలకాంశం శాంతిభద్రతలే!



న్యూఢిల్లీ,అధికారం కోల్పోయి 15 ఏళ్లైనా ఇప్పటికీ అకాలీదళ్ కీలక నేతలు మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులతో ఏర్పర్చుకున్న సంబంధాల నుండి ప్రజల దృష్టి మళ్లించలేని పరిస్థితులు నెలకొన్నాయి. 2029 చివరినాటికి పంజాబ్‌ను మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా మారుస్తాన ని ప్రతిజ్ఞ చేసిన అమిత్ షా అకాలీదళ్ నేతలతో సయోధ్య ద్వారా ప్రజలకు ఎటువంటి సందేశం ఇస్తారో ఆసక్తిగా మారుతుంది. కేవలం విధానపరమైన చర్యలు, అక్రమ మాదక ద్రవ్యాల నిల్వల స్వాధీనాలు మాత్రమే ప్రజా భద్రత సమస్యను పరిష్కరించలేవు. అదే విధంగా, కేంద్ర హోం మంత్రి ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్న సరిహద్దు భద్రత, కేంద్ర నిఘా, అంతర్రాష్ట్ర అక్రమ రవాణాను వేరొకరి సమస్యగా పరిగణించలేం. పంజాబ్‌కు ఉమ్మడి కార్యాచరణ, ధ్రువీకరించదగిన ఫలితాలు కావాలి. అంతేగానీ ఒకరి నిర్దోషిత్వాన్ని మరొకరు నిరూపించుకునే వాదనలు కాదు. అయినప్పటికీ, అక్టోబర్ 22న ఢిల్లీలో అమిత్ షా పర్యటనల వెనుక ఉన్న పెద్ద రాజకీయ ప్రాముఖ్యత వెలుగులోకి వచ్చింది.మరి కొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఉత్తరప్రదేశ్, పంజాబ్ లలో రాజకీయ వాతావరణం వేడెక్కుతున్నది. ఉత్తర ప్రదేశ్ పరిణామాలు ఒక విధంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తోపాటు బిజెపి రాజకీయ భవిష్యత్‌కు కీలక అంశం కానుండగా, ఇప్పటివరకు పంజాబ్ రాజకీయాలలో నిర్ణయాత్మక పాత్ర పోషించలేక పోతున్న బిజెపికి ఓ విధంగా ఈ ఎన్నికలు ఓ సవాల్‌గా పరిణమించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ భవిష్యత్‌కు పంజాబ్ కీలకంగా మారడంతో, ఇక్కడ ప్రభుత్వాన్ని కాపాడుకోవడం ఆయన రాజకీయ మనుగడకే అనివార్యంగా మారనుంది. ఈ నేపథ్యంలో 2027 అసెంబ్లీ ఎన్నికలలో ఆప్, కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థులుగా కనిపిస్తుండగా, తిరిగి పొత్తు ఏర్పరచుకోవడం ద్వారా తమ రాజకీయ పట్టు పెంచుకోవాలని అకాలీదళ్, బిజెపి భావిస్తున్నాయి. అయితే, బిజెపి దాదాపు సగం సీట్లు కోరుతూ ఉండడంతో కొంతమేరకు ప్రతిష్టంభన ఏర్పడింది. కాగా, ఈ ఎన్నికలలో రాజకీయ అంశాలకన్నా శాంతిభద్రతలు ఒక కీలక అంశంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. గ్యాంగ్‌స్టరిజం ఇకపై సాధారణ నేరంగా కాకుండా నేడా రాష్ట్రంలో దోపిడీలు, లక్షిత హత్యలు, వ్యవస్థీకృత నేర ముఠాలు భయాన్ని వ్యాపింపజేస్తున్నాయి.పది నెలల తర్వాత, పంజాబ్ రాజకీయ చర్చలో మాదకద్రవ్యాలు, శాంతిభద్రతలు కేంద్రబిందువుగా మారాయి. ఈ రెండు సమస్యలు ఒకదానికొకటి ఆజ్యం పోస్తున్నాయి. మాదకద్రవ్యాల దబ్బు నేర ముఠాలను నిలబెడుతుంది. గ్యాంగ్‌స్టర్లు బెదిరింపులు, ఆయుధాలు, రక్షణను అందిస్తారు. వ్యాపారవేత్తలకు దోపిడీ ఫోన్ కాల్స్, బహిరంగ ప్రదేశాలలో కాల్పులు, పోలీసు నిబ్బందిపై దాడులు ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయి. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల హత్యలు మరో ఆందోళనకరమైన విషయాన్ని లేవనెత్తుతున్నాయి. పెరుగుతున్న అసహనంతో నైతికతను రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతి కేసులోనూ బాధ్యతను నిర్ధారించే దర్యాప్తు జరగాలి, కానీ ఏ వ్యక్తికీ లేదా సమూహానికీ తమ నమ్మకాలను హింసద్వారా రుద్దే హక్కు లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోంమంత్రి అమిత్ షా రెండు సార్లు ఎన్నికల సన్నాహాలకు పంజాబ్‌లో చేసిన పర్యటనలలో ఈ అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. ఆయన కేవలం రావణుడిని దహనం చేయడానికి పంజాబ్‌కు రాలేదు. పర్వీందర్ సింగ్ ఝోటా, బిక్రమ్‌జిత్ సింగ్, గుల్జార్ సింగ్‌ల కుటుంబాలను పరామర్శించడం ద్వారా మాదకద్రవ్యాల సంక్షోభానికి మానవత్వాన్ని జోడించారు.ముఖ్యంగా ఝోటా హత్య ఒక ఇబ్బందికరమైన ప్రశ్నను లేవనెత్తింది. పంజాబ్‌లో ఆ పని చేయడానికి పోలీసులు, నిఘా సంస్థలు, మాదకద్రవ్యాల నియంత్రణ అధికారులు ఉండగా, సామాజిక కార్యకర్తలే అనుమానిత మాదకద్రవ్యాల అమ్మకందారులను ఎందుకు ఎదుర్కోవాలి? సిబిఐ ఇప్పుడు ఈ కేసును స్వీకరించి, నిందితులను అదుపులోకి తీసుకుంది. పరస్పర విరుద్ధమైన రాజకీయ ఆరోపణలు కాకుండా, దర్యాప్తు మాత్రమే అసలు ఏం జరిగిందో, అధికారులు తమ విధులను నిర్వర్తించడంలో విఫలమయ్యారో లేదో నిర్ధారించాలి. లుధియానా ఘటనలో ఒక విచిత్రమైన వైరుధ్యం ఉంది. 2016లో, అప్పటి కాంగ్రెస్ నాయకుడైన రవ్‌నీత్ సింగ్ బిట్టు, ఎస్ఎడిడీ- బిజెపి ప్రభుత్వాన్ని ఖండిస్తూ చిత్ర రావణ దహనంలో పాల్గొన్నారు. పదేళ్ల తర్వాత, ఈసారి ఆప్‌కు వ్యతిరేకంగా మరో చిత్ర రావణం అగ్నిజ్వాలల్లో కాలిపోతుండగా ఆయన అమిత్ షా పక్కన నిలబడ్డారు. పార్టీలు మారతాయి, ప్రభుత్వాలు మారతాయి, చివరికి రాజకీయ విధేయతలు కూడా మారతాయి. కానీ మాదకద్రవ్యాల రావణం మాత్రం అలాగే ఉంటుంది. ఆప్ తన పోలీసు, మాదకద్రవ్యాల నిరోధక రికార్డుకు జవాబు చెప్పాల్సిన పరిస్థితి నేడు ఏర్పడింది.గతంలో అకాలీదళ్- బిజెపి ప్రభుత్వం అప్రతిష్ఠపాలు అయ్యేందుకు సైతం మాదకద్రవ్యాలు ఓ ప్రధాన కారణం అని మరచిపోలేం. అధికారం కోల్పోయి 15 ఏళ్లైనా ఇప్పటికీ అకాలీదళ్ కీలక నేతలు మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులతో ఏర్పర్చుకున్న సంబంధాల నుండి ప్రజల దృష్టి మళ్లించలేని పరిస్థితులు నెలకొన్నాయి. 2029 చివరినాటికి పంజాబ్‌ను మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా మారుస్తానని ప్రతిజ్ఞ చేసిన అమిత్ షా అకాలీదళ్ నేతలతో సయోధ్య ద్వారా ప్రజలకు ఎటువంటి సందేశం ఇస్తారో ఆసక్తిగా మారుతుంది. కేవలం విధానపరమైన చర్యలు, అక్రమ మాదకద్రవ్యాల నిల్వల స్వాధీనాలు మాత్రమే ప్రజా భద్రత సమస్యను పరిష్కరించలేవు. అదే విధంగా, కేంద్ర హోం మంత్రి ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్న సరిహద్దు భద్రత, కేంద్ర నిఘా, అంతర్రాష్ట్ర అక్రమ రవాణాను వేరొకరి సమస్యగా పరిగణించలేం. పంజాబ్‌కు ఉమ్మడి కార్యాచరణ, ధ్రువీకరించదగిన ఫలితాలు కావాలి. అంతేగానీ ఒకరి నిర్దోషిత్వాన్ని మరొకరు నిరూపించుకునే వాదనలు కాదు. అయినప్పటికీ, అక్టోబర్ 22న ఢిల్లీలో అమిత్ షా పర్యటనల వెనుక ఉన్న పెద్ద రాజకీయ ప్రాముఖ్యత వెలుగులోకి వచ్చింది. రోజు ఆయన 2027లో పంజాబ్‌లో ఎన్‌డిఎ ప్రభుత్వం గురించి మాట్లాడారు. ఆయన కేవలం బిజెపి గురించి మాత్రమే ప్రస్తావించలేదు. ఈ వ్యత్యాసం, శిరోమణి అకాలీ దళ్‌తో తిరిగి కలవడంపై ఊహాగానాలను సహజంగానే మళ్లీ రేకెత్తించింది. మరుసటి రోజు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మాట్లాడుతూ, కాంగ్రెస్, ఆప్‌లను తోసిపుచ్చుతూ, తమ భావజాలాన్ని పంచుకునే పార్టీలతో పొత్తులకు ఎస్ఎడి సిద్ధంగా ఉందని చెప్పారు. అయితే, పంజాబ్ బిజెపి అధ్యక్షుడు కేవల్ సింగ్ ధిల్లాన్, బిజెపి మొత్తం 117 స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతోందని స్పష్టం చేశారు. తెరవెనుక చర్చలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ, ఎలాంటి పొత్తు లేదా సీట్ల పంపకం ఒప్పందం అధికారికంగా ప్రకటించలేదు. పంజాబ్‌లో మారుతున్న రాజకీయ సమీకరణం ఇక్కడే ఉంది. 2020లో వ్యవసాయ చట్టాల విషయంలో విడిపోవడానికి ముందు, ఎస్ఎడి 94 స్థానాల్లో, బిజెపి 23 స్థానాల్లో పోటీ చేశాయి. ఇప్పుడు బిజెపి గణనీయంగా పెద్ద పాత్రను కోరుకుంటున్నట్లు తెలుస్తున్నది. అయితే అకాలీలకు తమ సొంత సంస్థాగత ప్రయోజనాలు, రాజకీయ భారాలు ఉన్నాయి. ఏ పునరేకీకరణ అయినా రైతుల ఆందోళన, నాయకత్వ విశ్వసనీయతపై ప్రశ్నలు, ఓట్ల బదిలీ అనే క్లిష్టమైన సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది.పొత్తు అంటే కేవలం రెండు పార్టీల ఓట్ల వాటాలను కలపడం మాత్రమే కాదు. అది అభిప్రాయాలను మార్చగలదు, కానీ పాత ప్రశ్నలను కూడా మళ్లీ లేవనెత్తగలదు. అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికే వాటిలో ఒకదానిని అందిపుచ్చుకున్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన ప్రచారం చేస్తున్నప్పుడు అమిత్ షా అకాలీ నాయకుడు బిక్రమ్ సింగ్ మజీతియాతో చేతులు కలపడం అనే అవకాశాన్ని ఆయన ఎగతాళి చేశారు. ఇది ఒక రాజకీయ దాడి, అంతేగానీ నేరపూరిత తప్పిదానికి రుజువు కాదు. కానీ, పునరుద్ధరించే పొత్తు ఓటర్లకు వివరించవలసిన వైరుధ్యాలను ఇది స్పష్టం చేస్తుంది. కాంగ్రెస్‌కు కూడా ఈ సవాలు ఏమాత్రం తక్కువ తీవ్రమైనది కాదు. పర్గత్ సింగ్ ఇటీవల రాష్ట్ర విభాగానికి బాధ్యతలు స్వీకరించారు. అనుభవజ్ఞులైన నాయకులు, పరస్పర విరుద్ధమైన ఆశయాలు, నష్టదాయకమైన అంతర్గత వివాదాల చరిత్ర ఉన్న పార్టీని ఆయన నడిపించాలి.అక్టోబర్ 25న మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రమీందర్ సింగ్ ఆవ్లా ఎస్ఎడిలో చేరడం, అభ్యర్థుల ఎంపిక, సంస్థాగత సమైక్యతను తేలికగా తీసుకోకూడదని గుర్తుచేస్తుంది. మరో ఎన్నికను తనతో తానే పోరాడుకుంటూ గడిపే స్థితిలో కాంగ్రెస్ లేదు. సంక్షేమ కార్యక్రమాలు ఆప్‌కు ఓ బలమైన భరోసా కల్పిస్తున్నది. ముఖ్యంగా ఉచిత విద్యుత్‌కు చాలా కుటుంబాలు విలువ ఇస్తాయి. అయితే, శాంతిభద్రతలపై ప్రజలలో నెలకొన్న అసంతృప్తిని తుడిచిపెట్టేస్తుందని భావించడం అపోహ కాగలదు. పార్టీ నినాదాలు సూచించిన దానికంటే ప్రజాభిప్రాయం చాలా సంక్లిష్టమైనది. ఈ మారుతున్న పొత్తులకు అతీతంగా, పంజాబ్ పెరుగుతున్న అప్పులు, నిరుద్యోగం, వ్యవసాయ స్తబ్దత, బలహీనపడుతున్న పారిశ్రామిక

తుపాను వర్షాల కోసం రైతన్నల ఎదురుచూపులు!

మహబూబాబాద్: ఒకవైపు ఎండల తీవ్రత.. మరోవైపు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు.. ఇంకోవైపు పంటల పరిస్థితిపై ఆందోళన చెందుతున్న అన్నదాతలు! ఇలాంటి తరుణంలో బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ వ్యవస్థ బలపడి తుపానుగా మారే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ అంచనాలు రైతుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి. రానున్న రోజుల్లో కురిసే వర్షాలు తమ పంటలకు ప్రాణం పోస్తాయా? సాగు ఖర్చులైనా చేతికొస్తాయా? అన్న ఆశతో రైతన్నలు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. వర్షమే రైతన్నకు జీవనాధారం!: ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగి, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ వ్యవస్థ అక్టోబర్ 26 నాటికి తుపానుగా మారే అవకాశం ఉండగా, అక్టోబర్ 28 ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపించే సూచనలున్నాయి. దీని ప్రభావంతో తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ తదితర జిల్లాల్లో వర్షాలు కురిస్తే వ్యవసాయ రంగానికి కొంత ఊరట లభించే అవకాశం ఉంది. అయితే వర్షాల పరిమాణం, విస్తృతి, తీవ్రతపై స్పష్టత వాతావరణ శాఖ తాజా సూచనలతోనే తెలుస్తుంది. చినుకు పడితే కోట్ల ఆశలకు జీవం!: వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఆశలన్నీ వర్షాలపైనే కేంద్రీకృతమయ్యాయి. ఇప్పటికే పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులకు అనుకూల వాతావరణం ఎంతో అవసరం. సరైన సమయంలో వర్షం కురిస్తే పంటలకు మేలు జరగడంతో పాటు భూగర్భ జలాలు, చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు పెరిగే అవకాశం ఉంటుంది. తద్వారా రానున్న సాగుకు కూడా ప్రయోజనం కలగవచ్చు. తుపాను ప్రభావంతో వర్షాలు కురిసి పంటలకు అనుకూల పరిస్థితులు ఏర్పడితే రైతులు పెట్టిన పెట్టుబడులు వృథా కాకుండా కొంతైనా ఆశించిన ఫలితాలు దక్కుతాయని భావిస్తున్నారు. వ్యవసాయ రంగంలో కోట్లాది రూపాయల విలువైన పంటల భవితవ్యం వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉండటంతో ప్రతి చినుకు రైతులకు విలువైనదిగా మారింది. ఆశతో పాటు ఆందోళన కూడా!: వర్షాల కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నప్పటికీ, తుపాను తీవ్రత పెరిగి అతి భారీ వర్షాలు, ఈదురుగాలులు సంభవిస్తే పంటలకు నష్టం వాట

కమలంతో ధనుష్....

చెన్నై, హీరో ధనుష్ రాజకీయాల్లో అడుగు పెట్టేందుకు రోడ్ మ్యాప్ రెడీ చేసుకుంటున్నారు. అయితే ఈ క్రమంలో ఆయనపై అనేక రకాల ఊహాగానాలు రావడానికి ఆయనే చాన్స్ ఇస్తున్నారు. ఎక్కడా రాజకీయం గురించి బయట ప్రకటనలు చేయకపోయినా ఆయన చేసే పనుల్లో గుర్తులు వెదికేస్తున్నారు ఫ్యాన్స్..చెన్నై శివారు సెమ్మంచేరిలోని ఓ ప్రైవేట్ కళాశాల వేదికగా తన 'ధనుష్ నర్పణి ఇయక్కం' మహిళా విభాగం సభ్యులతో ధనుష్ భారీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు మూడు వేల మందికి పైగా మహిళా అభిమానులు తరలివచ్చిన ఈ వేదికపై ఆయన వారితో ఫొటోలు దిగి, దీపావళి కానుకగా వెండి కామాక్షి దీపాలను అందజేసి అభిమానాన్ని చాటుకున్నారు. అయితే అంతవరకు అంతా సజావుగానే సాగినా.. తీరా ఆ వెండి దీపాలను నిశితంగా పరిశీలించిన తర్వాత అసలు కథ మొదలైంది.ఆ వెండి దీపాల అడుగు భాగంలో స్పష్టంగా కమలం పువ్వు ముద్ర ఉండటమే ఇప్పుడు తమిళనాట పెను తుఫానును రేపింది. ధనుష్ ఇచ్చిన గిఫ్ట్‌పై కమలం గుర్తు కనిపించడంతో ధనుష్ వెనుక బీజేపీ ఉందా? ఆయనను బీజేపీ ఏదైనా ప్లాన్-సి గా తెరపైకి తెస్తోందా? అంటూ ఊహాగానాలు ప్రారంభమయ్యాయి.వివాదం ముదురుతుండటంతో అభిమాన సంఘం ప్రతినిధులు హడావుడిగా రంగంలోకి దిగి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. వెండి ప్రమిదలపై ఉన్న కమలం ముద్ర కేవలం ఆ ఆభరణాలను తయారు చేసిన జ్యువెలరీ సంస్థ ట్రేడ్‌మార్క్ స్టాంప్ మాత్రమేనని, దీనికి రాజకీయాలకు సంబంధం లేదని తేల్చిచెప్పారు. కావాలనే కొందరు పనిగట్టుకుని రాజకీయ రంగు పులుముతున్నారని కొట్టిపారేశారు. అయితే రాజకీయ అడుగులు వేయాలని భావిస్తున్న ఒక అగ్ర నటుడు ఇంత సున్నితమైన అంశంలో అంతటి నిర్లక్ష్యంగా ఎలా ఉంటారన్న ప్రశ్నే ఇప్పుడు వినిపిస్తోంది.తమిళనాడు రాజకీయాలు అత్యంత సున్నితమైనవి. అక్కడ ఏ చిన్న సంకేతమైనా క్షణాల్లో తుఫానులా మారుతుంది. మూడు వేల మందికి ఇచ్చే వెండి దీపాలు ఆర్డర్ ఇచ్చి తెప్పించినప్పుడు.. ఆ వస్తువులపై ఏ ముద్రలు ఉన్నాయి? అవి ప్రజల్లోకి వెళ్తే ఎలాంటి సంకేతాలు వెళ్తాయి? అని హీరోగానీ, ఆయన తరఫు పీఆర్ బృందంగానీ ముందుగా చూసుకోకపోవడం వల్ల బీజేపీ ముద్ర పడిపోతోంది. ఆయన ఢిల్లీలో చర్చలు జరిపి వచ్చిన అంశం కూడా ఇక్కడ హాట్ టాపిక్ అవుతోంది.

బిల్లుల కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆమరణ దీక్ష

మహబూబ్ నగర్, తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత అసంతృప్తి మరోసారి బహిర్గతమైంది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల నత్తనడక, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌పై సొంత పార్టీ శాసనసభ్యులే తిరుగుబాటు బావుటా ఎగరేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం, నిలిచిపోయిన పనుల బిల్లుల విడుదల వ్యవహారంలో స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజాపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో పర్యటించిన తర్వాత అక్కడి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్ల నిధుల విడుదల కోసం ఏకంగా 30 వేల మంది ప్రజలతో కలిసి అమరణ నిరాహార దీక్షకు దిగడానికి సిద్ధంగా ఉన్నానని హెచ్చరించడం సంచలనం సృష్టించింది.సచివాలయం, ప్రభుత్వ శాఖల పనితీరుపై నిప్పులు చెరిగిన అనిరుధ్ రెడ్డి, నిధుల విడుదలలో తీవ్ర వివక్ష కొనసాగుతోందని ఆరోపించారు. కేవలం మంత్రుల నియోజకవర్గాలకే ప్రాధాన్యతనిస్తూ బిల్లులు చెల్లిస్తుంటే, మిగిలిన ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటని సూటిగా ప్రశ్నించారు. ఇటీవల ఒక కాంట్రాక్టర్ చనిపోతే ఆయనకు రూ.5 కోట్ల బిల్లు మంజూరు చేశారు.. అంటే నా నియోజకవర్గ పనుల కోసం నేను చనిపోతా అంటేనే నిధులు వస్తాయా? నేను చావడానికైనా సిద్ధం అంటూ భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేశారు. తన ప్రాణం విలువైందా లేక 40 కోట్ల నిధులు ముఖ్యమా అనేది ప్రభుత్వమే తేల్చుకోవాలని అల్టిమేటం జారీ చేశారు.క్షేత్రస్థాయిలో ప్రజలు రోడ్ల దుస్థితిపై నిలదీస్తుంటే సమాధానం చెప్పలేకపోతున్నామని, మంత్రుల హామీలు నీటిమూటలుగానే మిగిలిపోయాయని ఆయన మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను పలుమార్లు కలిసి వినతులు సమర్పించినప్పటికీ, వారు స్వయంగా నిధుల మంజూరుపై హామీలిచ్చినా నేటికీ పైసా విడుదల కాకపోవడంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే గాంధీభవన్‌ను లేదా ప్రజాక్షేత్రాన్ని వేదికగా చేసుకుని ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు.పార్టీ అధికారంలోకి వచ్చి పాలన సాగిస్తున్న వేళ, ప్రతిపక్షాలకు సైతం అవకాశం ఇవ్వకుండా ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యేనే నేరుగా రోడ్డెక్కి ఆమరణ దీక్ష హెచ్చరికలు జారీ చేయడం గాంధీభవన్ వర్గాల్లో కలకలం రేపింది. ఇప్పటికే పెండింగ్ బిల్లుల సమస్యపై పలువురు ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్న తరుణంలో.. అనిరుధ్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు పాలకవర్గాన్ని ఇరుకున పెట్టాయి.

తెలంగాణలోనూ కూటమి...

నల్గొండ,ఉమ్మడి ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం రాజకీయంగా తీవ్ర ఆసక్తి రేపుతోంది. ఈ స్థానానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందస్తుగానే మాజీ హెల్త్ డైరెక్టర్, పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ గడల శ్రీనివాసరావును అభ్యర్థిగా ప్రకటించి ప్రచారంలోకి దింపారు. ఇప్పుడు తమ అభ్యర్థికి మద్దతివ్వాలని జనసేన పార్టీ బీజేపీని కోరుతోంది. తెలంగాణలో తాము సొంతంగానే బరిలోకి దిగుతామని, స్థానికంగా పొత్తులు ఉండవని బీజేపీ రాష్ట్ర నాయకులు పైకి ఎంతగా చెబుతున్నప్పటికీ.. జాతీయ స్థాయిలో ఎన్డీయే మిత్రపక్షంగా ఉన్న జనసేన ప్రతిపాదనను పూర్తిగా తిరస్కరించలేని పరిస్థితిలో కమలనాథులు పడిపోయినట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం సాగుతోంది.ఇటీవల బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్, సహ ఇన్‌చార్జుల సమక్షంలో జరిగిన ముఖ్యనేతల భేటీలో ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పొత్తు అంశం ప్రధానంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. జనసేనతో అధికారికంగా పొత్తు పెట్టుకుంటే ప్రత్యర్థి పార్టీలు స్థానిక సెంటిమెంట్‌ను అస్త్రంగా చేసుకుంటాయనే అందోళనను కొంతమంది రాష్ట్ర నేతలు వ్యక్తం చేసినప్పటికీ.. జాతీయ అధిష్ఠానం స్థాయిలో ఉన్న సమీకరణాల రీత్యా జనసేనను ఆమోదించక తప్పదనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ క్రమంలోనే బీజేపీ ఆశావహుల తుది జాబితాతో పాటు జనసేన అభ్యర్థి గడల శ్రీనివాసరావు పేరును కూడా జాతీయ నాయకత్వానికి నివేదించినట్లు తెలుస్తోంది.వైద్యశాఖలో సుదీర్ఘ అనుభవం ఉన్న డాక్టర్ గడల శ్రీనివాసరావుకు గ్రాడ్యుయేట్లు, ఉద్యోగ వర్గాల్లో ఉన్న పరిచయాలు, సామాజిక వర్గ సమీకరణలు ఈ స్థానంలో సానుకూల అంశాలుగా మారుతున్నాయి. అంతేకాకుండా పవన్ కళ్యాణ్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి వ్యూహాత్మకంగా నియోజకవర్గ సమన్వయకర్తలను సైతం నియమించడంతో జనసేన ప్రచారం ఇప్పటికే వేగవంతమైంది. బీజేపీ తరఫున రేసులో ఉన్న ఇతర ఆశావహుల కంటే గడల శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో ముందంజలో ఉండటం వల్ల, నేరుగా కాకపోయినా పరోక్షంగానైనా ఆయనకు మద్దతు ఇవ్వడమే లాభదాయకమని కమలదళం భావిస్తున్నట్లు తెలుస్తోంది.తెలంగాణలో సొంతంగా బలపడాలని బీజేపీ ప్రయత్నిస్తున్నప్పటికీ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి విజయవంతంగా కొనసాగుతున్న తరుణంలో జనసేనను

నవంబర్ రెండో వారంలో జగన్ విదేశీ పర్యటన



జగన్ విదేశాలకు వెళ్ళిపోతారు.. నవంబర్ నెలలో ఏదో ఒక వారంలో ఆయన కుటుంబంతో కలిసి యూరప్ పర్యటన చేస్తారు.. ఇదీ ఉదయం నుంచి సోషల్ మీడియాలో వైసిపి నాయకులు చేస్తున్న ప్రచారం.. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా కుటుంబంతో కలిసి జగన్ లండన్ లో పర్యటించారు. అప్పట్లో ఆయన విదేశాలలో పర్యటించిన ఫోటోలు కొన్ని మాత్రమే బయటికి వచ్చాయి.అధికారం కోల్పోయిన తర్వాత.. అది కూడా స్థానిక ఎన్నికల ముందు జగన్ విదేశాలకు వెళ్తారని ప్రచారం జరుగుతుంది. అక్రమ ఆస్తుల కేసులో విచారణ ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. జగన్ సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తెచ్చుకున్నారని తెలుస్తోంది. స్థానిక ఎన్నికల ముందు జగన్ విదేశాలకు వెళ్లిపోతే పార్టీలో నైతిక స్థైర్యం దెబ్బతింటుందని కార్యకర్తలు అంటున్నారు.స్థానిక ఎన్నికల నేపథ్యంలో కూటమి దూకుడు మీద ఉంది. ఇప్పటికే చాలా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. ఎన్నికలు జరిగితే వార్ వన్ సైడ్ కావడం ఖాయమని.. సాక్షాత్తు వైసిపి కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు. చేతిలో ఛానల్.. పేపర్ ఉన్నాయి కాబట్టి వైసిపి ఏదో ఒక రకంగా సానుభూతి పొందడానికి వార్తలను ప్రచారం, ప్రసారం చేస్తోంది. కానీ వాస్తవంలో అలాంటి పరిస్థితి లేదని టిడిపి కార్యకర్తలు చెబుతున్నారు.ఒకవేళ జగన్ విదేశాలకు వెళ్ళిపోతే అప్పుడు పార్టీ బాధ్యతలను ఎవరికి అప్పగిస్తారు? అనే చర్చ నడుస్తోంది. అంబటి రాంబాబుకు ఇచ్చే అవకాశం లేదు. బొచ్చ సత్యనారాయణకు అప్పగించే సాహసం జగన్ చేయరు. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సకల శాఖా మంత్రిగా పనిచేసిన సజ్జల రామకృష్ణారెడ్డి.. పార్టీ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే సజ్జల మీద బోరుగడ్డ అనిల్.. ఇంకా అనేకమంది ఆరోపణలు చేశారు. విజయసాయిరెడ్డి కూడా కీలకమైన విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు. అయినప్పటికీ సజ్జల మీద జగన్ చర్యలు తీసుకోలేదు. సజ్జలకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిని పార్టీ నుంచి జగన్ బయటకి పంపించారు.ఇక ఈ నెలలోనే షర్మిల కూతురి వివాహం ఉంది. యలహంక ప్యాలెస్ లోనే చేయాలని ఆమె అనుకుంటున్నారు. దీనిపై రకరకాల వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ షర్మిల కూతురు వివాహానికి ముందు విదేశాలకు వెళ్తారా.. వివాహం జరిగిన తర్వాత వెళ్తారా అనేది తెలియాల్సి ఉంది. కాకపోతే వచ్చే నెలలో కుటుంబంతో కలిసి జగన్ విదేశీ యాత్రకు వెళ్ళడం మాత్రం ఖాయంగా కనిపిస్తోందని టీడీపీ నేతలు అంటున్నారు.

కడప ,వైసీపీ అధినేత జగన్ పదిహేను రోజుల పాటు విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. నవంబర్ నెలాఖరులోపు ఎప్పుడైనా 15 రోజుల పాటు యూరప్ వెళ్లే వెసులుబాటు ఉండేలా కోర్టు నుంచి అనుమతి తీసుకున్నారు. ప్రస్తుతానికి ఆయన ప్రయాణం వాయిదా పడటానికి క్షేత్రస్థాయి రాజకీయ అనివార్యతలే ప్రధాన కారణం. రాష్ట్రంలో స్థానిక సంస్థల సమరం వాడివేడిగా జరుగుతున్న వేళ.. అధినేత దేశం దాటి వెళ్తే పార్టీ నేతలు లైట్ తీసుకుంటారు. ఇప్పటికే బెంగళూరు ప్యాలెస్ కేంద్రంగా సాగుతున్న రాజకీయంపై క్యాడర్‌లో అసంతృప్తి రగులుతోంది. ఎన్నికల నడిమధ్యలో విదేశాలకు చెక్కేస్తే పార్టీ భవిష్యత్తుపై ఆయనకు ఏమాత్రం ఆసక్తి లేదన్న బలమైన సంకేతాలు ప్రజల్లోకి వెళ్తాయి. అందుకే స్థానిక పోరు ముగిసే వరకు అంటే వచ్చే నెల మధ్య వరకు ఆయన అందుబాటులో ఉండక తప్పని పరిస్థితి ఏర్పడింది.అయితే, ఎన్నికల ప్రక్రియ చివరి దశకు వచ్చిన వెంటనే .. అంటే నవంబర్ రెండో వారం తర్వాత ఆయన విదేశీ బాట పట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక్కడే అసలైన రాజకీయ, కుటుంబ సమీకరణల లింక్ ముడిపడి ఉంది. సరిగ్గా నవంబర్ 25వ తేదీన జగన్ సోదరి, ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కుమార్తె అంజలీ రెడ్డి వివాహం జరగనుంది. గత కొంతకాలంగా ఆస్తి వివాదాలు, రాజకీయ విభేదాలతో వైఎస్ కుటుంబంలో అన్నాచెల్లెళ్ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల షర్మిల సైతం తన కుటుంబ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాల్లోనూ, రాజకీయ విమర్శల్లోనూ జగన్ వైఖరిని తీవ్రంగా ఎండగడుతున్నారు. ఇలాంటి నిప్పులు చెరిగే వాతావరణంలో మేనకోడలి వివాహ వేడుకకు జగన్ హాజరవుతారా లేదా అన్నది రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది.ఒకవేళ జగన్ ఆ పెళ్లికి వెళ్లకపోతే, సొంత చెల్లెలి కూతురి పెళ్లిని కూడా బహిష్కరించారనే నెగెటివ్ ప్రచారం రాజకీయంగా, వ్యక్తిగతంగా ఆయనకు మరింత నష్టం కలిగిస్తుంది. ఒకవేళ మొహమాటానికి వెళ్లినా.. అక్కడ వైఎస్ విజయమ్మ, షర్మిల కుటుంబం, ఇతర బంధువర్గం మధ్య నెలకొనే ఉద్రిక్తతలు, విపక్షాలు చేసే విమర్శలు మరింత రచ్చకు దారితీస్తాయి. అందుకే ఇరువైపులా ఎదురయ్యే పెను ఇబ్బందుల నుంచి సునాయాసంగా తప్పించుకోవడానికి విదేశీ పర్యటన జగన్‌కు ఒక సరైన ఎగ్జిట్ రూట్ గా ఉపయోగపడుతుందని అంచనా. వివాహ సమయానికే సరిగ్గా లండన్ లేదా యూరప్ పర్యటనను షెడ్యూల్ చేసుకుంటే, నేను దేశంలో లేను కాబట్టే పెళ్లికి రాలేకపోయాను అని నమ్మజనిద్ధమైన కారణాన్ని చూపించే వీలుంటుంది.రాజకీయంగా చూస్తే అటు క్యాడర్ అసంతృప్తికి గురికాకుండా ఉండటం, ఇటు కుటుంబ కలహాల సెగ తగలకుండా తప్పించుకోవడం అనే రెండు లక్ష్యాలను ఒకే దెబ్బతో కొట్టేలా జగన్ పర్యటన రూపుదిద్దుకుంటోంది. స్థానిక ఎన్నికల పోలింగ్, ఫలితాల ఘట్టం నవంబర్ మధ్య నాటికి తేలిపోగానే.. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా నవంబర్ 15 నుంచి నెలాఖరు వరకు ఆయన యూరప్‌లో గడిపేలా షెడ్యూల్ ఖరారవుతుందని సమాచారం. తద్వారా స్థానిక ఎన్నికల పరాభవాల నెపం నుంచి తాత్కాలికంగా దూరంగా ఉండటంతో పాటు, నవంబర్ 25న జరిగే షర్మిల కుమార్తె వివాహ హాజరు తలనొప్పి నుంచి కూడా శాశ్వతంగా తప్పించుకోవచ్చనేదే జగన్ వ్యూహంగా కనిపిస్తోంది

సజ్జల కు కీలక బాధ్యతలు

జైలు నుంచి 17 మంది ఖైదీలు జంప్

చెన్నై,తమిళనాడులోని తేని జిల్లా జైలు నుంచి 17 మంది ఖైదీలు తప్పించుకున్నారు. ఒక సెల్‌లో ఉన్న కొందరు ఖైదీలు పరారయ్యేందుకు తొలుత ఒకరు మూర్ఛ నాటకమాడినట్లు తెలుస్తోంది. దీంతో సిబ్బంది ఆ గదిలోకి ప్రవేశించగానే.. దాడి చేసి పరారయ్యారు. అయితే ఖైదీల పరారీపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. ఖైదీల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. కేరళ సరిహద్దుల్లో పోలీసుల పహారా పెంచారు. దిండుక్కల్, తిరునల్వేలిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో నలుగురిని అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు. మరో 14 మంది కోసం గాలింపు కొనసాగుతోంది. ఒక సెల్‌లో ఉన్న కొందరు ఖైదీలు పరారయ్యేందుకు తొలుత ఒకరు మూర్ఛ నాటకమాడినట్లు తెలుస్తోంది. దీంతో సిబ్బంది ఆ గదిలోకి ప్రవేశించగానే.. దాడి చేసి పరారయ్యారు. గాయపడిన సిబ్బందిని ఆస్పత్రికి తరలించారు.ఈ జైల్లో ఒకే గదిలో మొత్తం 17 మంది రిమాండ్ ఖైదీలు ఉంటున్నారు. అధికారుల కళ్లు గప్పి జైలు నుంచి తప్పించుకోవాలని వారందరూ ముందుగానే ఒక ప్లాన్ రచించారు. ఈ ప్లాన్ ప్రకారం సోమవారం రాత్రి ఆ గదిలోని ఖైదీలలో ఒకతడు అకస్మాత్తుగా మూర్ఛ వచ్చినట్లు నటిస్తూ అరిచాడు. దీంతో జైలు గార్డులైన తంగపాండియన్, మదన్, స్టాలిన్ బాబు, పాల్పాండి అతడికి సహాయం చేయడానికి పరుగెత్తుకుంటూ వచ్చాడు. ఈ క్రమంలో 17 మంది ఖైదీలు కలిసి వంటకు ఉపయోగించే పళ్ళాలు, ఇనుప పాత్రలతో జైలు గార్డులపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. అనంతరం జైలు ప్రధాన ద్వారం గుండా మెరుపు వేగంతో పారిపోయారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన నలుగురు గార్డులను చికిత్స కోసం తేని ప్రభుత్వ ఆస్పత్రికి అధికారులు తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తుండగా.. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెస్తోంది. 17 మంది ఖైదీలు ఒకేసారి జైలు నుంచి తప్పించుకోవడం స్థానికంగా కలకలం రేపుతోంది. జైలు సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఇది జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.జైలు నుంచి ఖైదీలు పారిపోయారన్న సమాచారం అందుకున్న వెంటనే ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జైలును తనిఖీ చేసిన పోలీసులు.. వెంటనే అప్రమత్తం అయ్యారు. స్నిఫర్ డాగ్ సహాయంతో జైలు వెనుక అడవిలో దాక్కున్న కొంమందిని పట్టుకున్నారు. పట్టుబడిన ఖైదీలను జైలు లోపలికి తీసుకెళ్లి పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. మిగతా ఖైదీల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. 17 ప్రత్యేక దళాలు ఖైదీల కోసం గాలింపు చేపడుతున్నాయి. త్వరలోనే మిగతా ఖైదీలను కూడా పట్టుకుంటామని పోలీసులు చెబుతున్నారు. మొత్తానికి ఒకేసారి 17 మంది ఖైదీలు ఒక జైలు నుంచి తప్పించుకోవడం తమిళనాడులో కలకలం రేపుతోంది. జైలు అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇది జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.


ఏపీలో మారిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ తేదీ

విజయవాడ :ప్రభుత్వం 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ లబ్ధిదారులకు కీలక సమాచారం అందించింది. ప్రతి నెలా 1వ తేదీన అందించే పెన్షన్లను, ఈసారి రెండు రోజుల ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించింది. దీని ప్రకారం, నవంబర్ 1వ తేదీకి బదులుగా అక్టోబర్ 30 నుంచే లబ్ధిదారులకు నగదు అందజేయనున్నారు. రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 1న రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్, నవంబర్ 3న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. సిబ్బంది అంతా ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉండటం, పోలింగ్ రోజున లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెన్షన్ల పంపిణీని ముందుగానే పూర్తి చేయాలని భావించింది. ఈ మేరకు అక్టోబర్ 29వ తేదీ నాటికే పెన్షన్లకు అవసరమైన నగదును సిద్ధంగా ఉంచుకోవాలని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి, బ్యాంకు మేనేజర్లకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్ 30న ప్రారంభమయ్యే ఈ పంపిణీ ప్రక్రియ, నవంబర్ 5వ తేదీ వరకు కొనసాగనుంది. ఎన్నికల కారణంగా ఈ నెలలో మాత్రమే ఈ మార్పు చేశామని, వచ్చే నెల నుంచి యథావిధిగా ఒకటో తేదీనే పెన్షన్లు పంపిణీ చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

లోకేతంత్ర బచావో అరాచకత హటావో

హైదరాబాద్, దేశంలో ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతపై రాజకీయ రగడ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికల సంఘం పనితీరును తప్పుపడుతూ కాంగ్రెస్ సారథ్యంలోని 'ఇండీ' కూటమి దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో, అధికార బీజేపీ దూకుడు పెంచింది. విపక్షాలు లేవనెత్తుతున్న ఆరోపణలను ప్రజల్లో ఎండగట్టడమే కాకుండా, వాటి వెనుక ఉన్న రాజకీయ ప్రయోజనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ అధిష్ఠానం కార్యాచరణ ప్రకటించింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతిఘటన ర్యాలీలు, సభలు నిర్వహించాలని నిర్ణయించింది.బీజేపీ రూపొందించిన దేశవ్యాప్త ఆందోళనల్లో హైదరాబాద్ కూడా భాగం కానుంది. నవంబర్ 2న నగరంలోని చారిత్రక ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీ 'మహా పాదయాత్ర' చేపట్టేందుకు రాష్ట్ర బీజేపీ సన్నాహాలు చేస్తోంది. "లోక్‌తంత్ర బచావో ? అరాచకత హటావో" అనే నినాదంతో సాగే ఈ పాదయాత్రకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా హాజరుకానున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.కేంద్రంలో అధికారం, సంస్థాగత బలం ఉన్న బీజేపీ.. విపక్షాలు లేవనెత్తే అంశాలను తిప్పికొట్టడంలో అమిత్ షా శైలి భిన్నంగా ఉంటుంది. ప్రత్యర్థులు రాజ్యాంగ సంస్థలపై దాడి చేస్తున్నారని ఆరోపించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థల రక్షణ పేరిట ప్రజల్లో సానుభూతిని కూడగట్టడం బీజేపీ ప్రధాన వ్యూహం. ఈ పాదయాత్ర ద్వారా కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాల ఆరోపణలు ఎన్నికల్లో ఓటమి భయంతో చేస్తున్నవేనని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది.ట్యాంక్ బండ్ పరిసరాల్లో జరిగే ఈ మహా పాదయాత్రకు కనీసం లక్ష మంది కార్యకర్తలు, మద్దతుదారులను సమీకరించాలని హైకమాండ్ రాష్ట్ర శాఖకు స్పష్టమైన టార్గెట్ విధించింది. తెలంగాణ రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఈ జన సమీకరణ బీజేపీకి ఒక లిట్మస్ టెస్ట్ లాంటిది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, ప్రాంతీయంగా తన ఉనికిని బలోపేతం చేసుకోవడానికి బీజేపీకి ఇదొక శక్తివంతమైన వేదిక కానుంది. ఈ భారీ సమీకరణ ద్వారా అటు జాతీయ స్థాయిలో విపక్షాల కూటమికి గట్టి సందేశం పంపడంతో పాటు, ఇటు రాష్ట్ర స్థాయిలో అధికార కాంగ్రెస్‌పై ఒత్తిడి పెంచవచ్చని బీజేపీ వ్యూహకర్తలు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వంటి కీలక ప్రాంతంలో లక్ష మందితో ప్రదర్శన నిర్వహించడం ద్వారా రాజకీయ మైలేజ్ సాధించవచ్చని పార్టీ భావిస్తోంది. ఇందుకోసం గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాల శ్రేణులను సమాయత్తం చేసేందుకు కార్యాచరణ మొదలైంది.ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తిపై విపక్షాలు చేస్తున్న

'అరుణాచల్ ప్రదేశ్'కు అగ్నిపరీక్ష



అరుణాచల్ ప్రదేశ్‌లోని తూర్పు సియాంగ్ జిల్లాలో 11,200 మెగావాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదించడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనలకు దారి తీస్తోంది. టిబెట్ లోని ఎగువ ప్రాంతంలో 60,000 మెగావాట్ల సామర్థం కలిగిన భారీ జలవిద్యుత్ ప్రాజెక్టును చైనా నిర్మిస్తోంది. ఇది నదీ తీరప్రాంత దేశమైన భారత్‌కు సవాలు విసురుతోంది. వరదలు ముంచుకు రావడంతోపాటు అనేక ప్రాంతాలు జలమయమవుతాయి. అందుకనే అరుణాచల్‌ప్రదేశ్ సియాంగ్ ప్రాజెక్టును తలపెట్టింది. గత సెప్టెంబర్‌లో అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం ఈ ప్రాజెక్టు చేపట్టాలని తీర్మానించింది. ఈ మేరకు ప్రాజెక్టు ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక రూపకల్పనకు సంబంధించిన కార్యకలాపాలు స్థానిక ప్రజల్లో ఆందోళనలను రేకెత్తించాయి.ఈ ప్రాజెక్టు వల్ల 27 గ్రామాలు మునిగిపోతాయని, సుమారు 1.5 లక్షల మంది తమ ఇళ్లువాకిళ్లు, వంటపొలాలు, చారిత్రక ప్రదేశాలు నర్వం జలమయమవుతాయని ప్రజలు అభ్యంతరాలను లేవదీస్తున్నారు. కానీ ప్రభుత్వం ప్రజల ఆందోళనలను పరిష్కరించడానికి బదులు సైనిక బలగాలను మోహరించడం, కొందరిని అరెస్టు చేయడంతో ఆందోళనలు మిన్నుముట్టాయి. ఇటీవలి కాలంలో టిబెట్‌లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలను ఉదాహరణగా చూపిస్తూ ప్రాజెక్టు వల్ల అభివృద్ధి సంగతి ఎలా ఉన్నా ప్రకృతి వైపరీత్యాలు తప్పవని ప్రజలు భయపడుతున్నారు. పర్యావరణ పరంగా అరుణాచల్ ప్రదేశ్ అత్యంత సున్నితమైన ప్రదేశం. అందువల్ల భారీ ప్రాజెక్టులు చేపట్టేటప్పుడు పర్యావరణ పరిరక్షణ అంశాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. కానీ ఇలాంటి అంశాలను పట్టించుకోకుండా ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఏకపక్ష ధోరణిలో తన ఆనకట్ట నిర్మాణం సాగిస్తోంది. వాస్తవాధీన రేఖ వెంబడి చైనా తన గ్రే జోన్ వ్యూహాలను ఇంకా కొనసాగిస్తోంది.అంటే పూర్తిస్థాయి యుద్ధానికి దారితీయకుండా ఒత్తిడి పెంచే చర్యల ద్వారా భారత్‌కు సవాలు విసురుతోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని అనేక ప్రాంతాల్లో భారత్, చైనా సైనికుల మధ్య తరచుగా ముఖాముఖి సంఘర్

హౌతీలతో కాల్పుల విరమణకు సౌదీ భారీ ఆఫర్?



రియాద్:పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు దౌత్యపరమైన ప్రయత్నాలు వేగవంతమయ్యాయి. యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులతో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకునేందుకు సౌదీ అరేబియా భారీ ఆర్థిక ప్రతిపాదన చేసినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. సౌదీ పై దాడులను నిలిపివేస్తే హౌతీలకు 1 బిలియన్ డాలర్లు, అంటే సుమారు రూ.9,500 కోట్ల ఆర్థిక సాయం అందించేందుకు ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే, ఈ ఆర్థిక ప్రతిపాదనకు సంబంధించి సౌదీ అరేబియా ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించలేదు. గల్ఫ్ దౌత్య వర్గాలను ఉటంకిస్తూ వెలువడిన కథనాల ప్రకారం ఈ ప్రతిపాదనకు ఇరాన్ మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ప్రాంతీయ సంక్షోభాన్ని తగ్గించేందుకు సౌదీ, టర్కీ, పాకిస్థాన్ ప్రతినిధులు ఇరాన్‌లో చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది.

రూ.9,500 కోట్ల ఆర్థిక సాయంపై చర్చలు

అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. సౌదీ అరేబియా హౌతీలతో కాల్పుల విరమణ ఒప్పందం కోసం 1 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని ప్రతిపాదించినట్లు సమాచారం. సౌదీ భూభాగం, చమురు మౌలిక సదుపాయాలపై దాడులను నిలిపివేయడం ఈ ప్రతిపాదన వెనుక ప్రధాన లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నిధులను ఇరాన్ మధ్యవర్తిత్వం ద్వారా హౌతీలకు అందించే అవకాశం ఉందని కొన్ని నివేదికలు పేర్కొన్నాయి. ఒక దౌత్యవేత్త సౌదీ రక్షణ మంత్రి తన వెంట వచ్చిన సైనిక రవాణా విమానంలో నగదును తీసుకొచ్చినట్లు చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే, నగదు నిజంగా తీసుకొచ్చారా? నిధుల బదిలీ జరిగిందా? ఒప్పందానికి హౌతీలు అంగీకరించారా? అనే అంశాలపై అధికారిక నిర్ధారణ లేదు. అందువల్ల ఈ ఆర్థిక సాయాన్ని ఖరారైన ఒప్పందంగా కాకుండా, ధ్రువీకరణ కాని ప్రతిపాదనగా చూడాలి. 2026 అక్టోబర్ 26న సౌదీ రక్షణ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో చర్చలు జరిపింది. ఈ సమావేశంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, తుర్కియే నిఘా విభాగాధిపతి ఇబ్రహీం కాలిన్ తదితరులు పాల్గొన్నట్లు అంతర్జాతీయ వార్తా సంస్థలు వెల్లడించాయి. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులతోనూ ప్రాంతీయ భద్రత, ఉద్రిక్తతల తగ్గింపు, దౌత్యపరమైన పరిష్కారాలపై చర్చలు జరిగినట్లు సమాచారం. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం సైనిక ఘర్షణలు మరింత విస్తరించకుండా అడ్డుకోవడం, చర్చలకు మార్గం సుగమం చేయడం. సౌదీ విదేశాంగ శాఖ కూడా టెహ్రాన్ పర్యటన ప్రాంతీయ ఉద్రిక్తతలను తగ్గించడం, ఖతార్, పాకిస్థాన్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా జరిగిందని ప్రకటించింది.ఎగ్జిక్యూటివ్ చూడండి

హౌతీల దాడులతో సౌదీకి పెరిగిన భద్రతా ఆందోళనలు

యెమెన్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న హౌతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియాపై దాడులను తీవ్రతరం చేసినట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. విమానాశ్రయాలు, చమురు సంబంధిత మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్న దాడులు సౌదీ భద్రతకు సవాలుగా మారాయి. చమురు ఉత్పత్తి, రవాణా వ్యవస్థలకు ముప్పు ఏర్పడితే దాని ప్రభావం సౌదీ ఆర్థిక వ్యవస్థకే పరిమితం కాకుండా అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపైనా పడే అవకాశం ఉంటుంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణల కారణంగా చమురు సరఫరా, నౌకాయాన మార్గాల భద్రతపై ఇప్పటికే ఆందోళనలు నెలకొన్నాయి.

జగిత్యాల మిల్లర్.. పీడీఎస్ కిల్లర్!

జగిత్యాల: సీఎంఆర్ వ్యవహారంలో వివాదాల్లో చిక్కుకున్న జగిత్యాల మిల్లర్ చుట్టూ ఇప్పుడు మరిన్ని ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఆయనకు చెందిన రైస్ మిల్లులో ఇతర అక్రమాలు ఉన్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా పేదలకు పంపిణీ చేయాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) బియ్యాన్ని సైతం మిల్లులో పాలిష్ చేసి, లేబులింగ్ మార్చి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గతంలో సదరు మిల్లులో పీడీఎస్ బియ్యం పట్టుబడినట్టు ప్రచారం ఉండటంతో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

పార్టీ నుంచి సస్పెన్షన్..

సీఎంఆర్ అంశంలో సదరు బడా మిల్లర్‌పై ఆరోపణలు రావడం, ఈ వ్యవహారంలో కేసు నమోదు కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఓ జాతీయ పార్టీలో కొనసాగుతున్న ఆయనను ఆ పార్టీ వెంటనే సస్పెండ్ చేసింది. అప్పటివరకు పార్టీని వాడుకొని ఆయన చేసిన అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని స్థానిక మిల్లర్లు కొంత మంది చెబుతున్నారు. సీఎంఆర్ వ్యవహారంపై విచారణ జరగడం ఒక ఎత్తయితే, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి గతంలో నమోదైన ఫిర్యాదులు, తనిఖీలు, కేసులు ఉంటే వాటిని కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పీడీఎస్ రైస్ పక్కదారి..

జగిత్యాల మిల్లర్‌కు చెందిన మిల్లులోనూ పీడీఎస్ బియ్యం పట్టుబడిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఈ అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్న నేపథ్యంలో ఒకసారి ఈ మిల్లర్‌పైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఒకవేళ గతంలో నిర్వహించిన తనిఖీల్లో ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు లభించి ఉంటే, వాటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? నమోదైన కేసుల పరిస్థితి ఏమిటి? పట్టుబడిన బియ్యం ఎక్కడి నుంచి వచ్చింది? ఎక్కడికి తరలించేందుకు సిద్ధం చేశారు? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. పాత తనిఖీలకు సంబంధించిన పంచ నామాలు, స్టాక్ రికార్డులు, రవాణా పత్రాలు, కేసుల వివరాలను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి



వచ్చే అవకాశం ఉంది.

ఇతర రాష్ట్రాలకు సరఫరా?

పిడిఎస్ బియ్యాన్ని మిల్లుల్లో పాలిష్ చేసి, దాని అసలు గుర్తింపును మార్చి, ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు మరింత తీవ్రంగా ఉన్నాయి. సదరు మిల్లర్‌కు చెందిన మిల్లులోనూ ఇదే తరహా వ్యవహారం జరుగుతున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ దుకాణాల ద్వారా పేదలకు చేరాల్సిన బియ్యం అక్రమంగా మిల్లులకు చేరి, అక్కడి నుంచి పాలిషింగ్ ప్రక్రియ అనంతరం కొత్త లేబులింగ్‌తో మార్కెట్‌లోకి వెళ్తుండడంతో ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకే గండిపడుతున్నది. ఈ నేపథ్యంలో సదరు మిల్లు లోకి వచ్చిన ధాన్యం, బియ్యం నిల్వలు, పాలిషింగ్ వివరాలు, ప్యాకింగ్ విధానం, లేబులింగ్, విక్రయాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్లిన సరుకుకు సంబంధించిన రవాణా పత్రాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నది.గతంలో బియ్యం పట్టుబడిన ఘటనలు నిజమైతే, వాటికి సంబంధించిన కేసుల పురోగతి, తదుపరి చర్యలు ఏమయ్యాయో అధికారులు వెల్లడించాల్సి ఉంది. పాత వ్యవహారాలు మరుగునపడ్డాయా? విచారణలు మధ్యలోనే ఆగిపోయాయా? లేక నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నారా? అన్న ప్రశ్నలకు సమాధానాలు తెలియకుండా ఉంది. దీనికితోడు నమోదైన కేసుల మీద యాంటిసెప్టరీ బెయిల్ తెచ్చుకొని తన దందాను మాత్రం అలాగే కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కోర్టు బెయిల్‌ను వాడుకుంటూ పీడీఎస్ దందాను నడుపుతున్నారని సమాచారం. ఇప్పటికైనా సివిల్ సప్లయిస్ ఉన్నతాధికారులు స్పందిస్తారో లేదో చూడాలి.

ఎమ్మెల్యేలపై కోపం.. ఎన్నికలపై చూపిస్తున్నారా.. ?

అమరావతి,రాష్ట్రంలో ఎమ్మెల్యేలకు స్థానిక నాయకులకు మధ్య కొన్ని నియోజకవర్గాల్లో వైరం కొనసాగుతోంది. తమకు ఏమా త్రం సహకరించడం లేదని ఎమ్మెల్యేలు, అసలు తమకు ఏ పనులు చేయడం లేదని నాయకులు ఒకరిపై ఒకరు అక్కసుతో ఉన్నారు. ఇలాంటి నియోజకవర్గాల్లో స్థానిక ఎన్నికల వ్యవహారం.. చర్చనీయాంశంగా మారింది. మరో రెండు రోజుల్లోనే ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడనుంది. నవంబరు 1న ఎన్నికలు జరగనున్నాయి. మునిసిపల్, కార్పొరేషన్‌ల పరిధిలో నవంబరు 1న జరిగే ఎన్నికలు ఎమ్మెల్యేల ప్రభావాన్ని స్పష్టం చేస్తుందని అంటున్నారు.

ఏం జరుగుతోంది.. ?

స్థానికంగా ఎమ్మెల్యేలపై ఆగ్రహంతో ఉన్న టీడీపీ నేతలు కొందరు.. వారికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. ప్రధానంగా ఎమ్మెల్యే వర్గం తరఫున ఎన్నికల్లో నిలిచిన వారికి పూర్తిస్థాయి సహాయ నిరాకరణ ప్రకటించినట్టు తెలుస్తోంది. అయితే.. దీనిని సమర్థవంతంగా ఎదుర్కొంటామని ఎమ్మెల్యేలు చెబుతున్నారు. ఉదాహరణకు ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో భూమా అఖిల ప్రియతో విభేదిస్తున్న ఓ వర్గం.. ఆమె బ్యాచ్‌గా ఉన్న కొందరు నేతలకు ఏమాత్రం సహకరించడం లేదు. అలానే.. కూటమి తరఫున బరిలో నిలిచిన వారికి కూడా సహాయ నిరాకరణ చేస్తున్నారు.పలు చోట్ల మేయర్ స్థానాలను టీడీపీ నేతలు.. వారి వారసులు ఆశించారు. కానీ, పొత్తులో భాగంగా అవి జనసేనకు, బీజేపీకి కూడా వెళ్లాయి. మరికొన్ని చోట్ల ఆశించిన నాయకులకు అవకాశం చిక్కలేదు. ఇలాంటి చోట్ల కూడా ఎమ్మె ల్యే వర్గాలు.. మౌనంగా ఉంటున్నాయి. దీనిపై



పార్టీ తరఫున ప్రత్యేకంగా సూచనలు, సలహాలు వచ్చినా.. బుజ్జగిం పు రాజకీయాలు చేస్తున్నా.. నాయకులు మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ పరిణామాలతో అధిష్టానం కొంత మేరకు.. ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

ఏం చేయాలి.. ?

ప్రస్తుతం విజయవాడ, విజయనగరం, కర్నూలు, అనంతపురం, చిత్తూరు వంటి కీలకనగరాల్లో చోటు చేసుకున్న ఈ అసంతృప్తులు.. ఎమ్మెల్యేలపై ఆగ్రహం వంటి పరిణామాలు ఎన్నికలపై ప్రభావం చూపించే అవకాశం ఉంటుంద న్న అంచనాలువ స్తున్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ తరఫున ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు. అందరినీ ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నాలు కూడా

నగరిలో రోజా రాజకీయం చేసేనా ..?



చిత్తూరు:ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నగరి నియోజకవర్గంలో మాజీ మంత్రి, వైసీపీ నేత ఆర్కే రోజా రాజకీయ పరిస్థితి ప్రస్తుతం సవాలుగా, మునుపెన్నడూ లేని గడ్డు స్థితిలో ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. వరుసగా రెండు సా ర్లు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి, వైసీపీ హయాంలో మంత్రి అయిన రోజా.. ఇక తనకు తిరుగులేదని అనుకున్నారు. కానీ, గత ఎన్నికల్లో ఎదురు దెబ్బ తగిలింది. ఆ తర్వాత.. కేసుల భయంతో ఆమె సైలెంట్ అయ్యారన్న వార్తలు వచ్చాయి. ఇక, ఇప్పుడు స్థానిక ఎన్నికల నేపథ్యంలో రోజాకు మరింత ఎక్కువగా సెగ తగిలింది. 2024 శాసనసభ ఎన్నికల్లో నగరి నియోజకవర్గం నుంచి వైసీపీ తరఫున పోటీ చేసిన ఆర్కే రోజా, టీడీపీ అభ్యర్థి గాలి భాను ప్రకాష్ చేతిలో 45,004 ఓట్ల భారీ తేడాతో ఓటమిపాలయ్యారు. తాజాగా జరిగిన నగరి మున్సిపాలిటీ ఎన్నికల్లో వైసీపీ నుంచి దాఖలైన నామినేషన్లు పరిశీలనలో తిరస్కరణకు గురికావడం, టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవం కావడం రోజాకు పెద్ద ఎదురు దెబ్బగా నిలిచింది. ఈ ఏకగ్రీవాలపై రోజా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే.. అప్పటికే అంతా అయిపోవడంతో చేతులు ఎత్తేసే పరిస్థితి నెలకొంది.నగరి నియోజక వర్గంలో స్థానిక వైసీపీ నేతలతో రోజాకు పొసగక పోవడం ప్రధాన సమస్యగా మారింది. ఆమె ఏకపక్ష వైఖరి వల్ల పార్టీలో వర్గపోరు మరింత ముదిరింది. సొంత పార్టీ నేతలే ఆమెకు వ్యతిరేకంగా మద్దతు తెలుపుతున్న ట్లు వార్తలు వస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నియోజకవర్గంలో బలమైన పట్టు సాధిస్తూ, ప్రభుత్వం తరుపున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నగరి మున్సిపాలిటీ ఎన్నికల్లో చోటుచేసుకున్న పరిణామాలు, రోజా రాజకీయ పరిస్థితులను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని అంటున్నారు.నగరి మునిసిపాలిటీలో టీడీపీ దూకుడు ప్రదర్శించిందనే చెప్పాలి. 40 వార్డులు ఉన్న నగరి మున్సిపాలిటీ చైర్మన్ పదవిని తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. టీడీపీ అభ్యర్థి: మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఇ.ఎన్. శ్రీనివాసన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. వైఎస్సార్సీపీ తరపున దాఖలైన నామినేషన్లలో స్వీయ ధ్రువీకరణ తప్పుల కారణంగా వాటిని అధికారులు తిరస్కరించారు. దీంతో అవన్నీ బుట్ట దాఖలయ్యాయి. ఫలితంగా రోజా తరపున బరిలో ఉన్న నాయకులు వెనక్కి తగ్గారు. ఈ పరిణామాలతో రోజా రాజకీయాలు మరింత మైనస్ అయ్యాయని అంటున్నారు. దీనికి ఆమె స్వయంకృతమే ఎక్కువగా ఉందని చెబుతున్నారు.

ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలి

అమరావతి:అర్నబ్ తుపాను నేపథ్యంలో హోంమంత్రి అనిత అధికారులను అప్రమత్తం చేసారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను పరిస్థితులపై సమీక్షించి కలెక్టర్లకు పలు కీలక ఆదేశాలు జారీ చేసారు. మంత్రి మాట్లాడుతూ తీర ప్రాంత గ్రామాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలి. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి. తుపానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని అన్నారు.తుపాను ప్రభావిత జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. బలమైన గాలుల నేపథ్యంలో హోర్డింగ్స్ను వెంటనే తొలగించాలి.

టీడీపీకి అస్త్రంగా యలహంక ప్యాలెస్

విజయవాడ,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి కుటుంబ వివాదం చర్చనీయాంశంగా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన 'కంస మామ' వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. బెంగళూరులోని యలహంక ప్యాలెస్‌లో తన కుమార్తె అంజలి రెడ్డి వివాహం నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వలేదంటూ జగన్‌పై వస్తున్న కథనాల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇప్పటికే రాజకీయ ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొంటున్న జగన్‌కు, కుటుంబ వ్యవహారాలు మరో కొత్త ఇబ్బందిగా మారుతున్నాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.వైఎస్ షర్మిల తన కుమార్తె వివాహాన్ని బెంగళూరులోని కుటుంబానికి చెందిన యలహంక ప్యాలెస్‌లో నిర్వహించాలని భావించినట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే, ఆ భవనాన్ని ఉపయోగించుకునేందుకు జగన్ అనుమతి నిరాకరించినట్లు పలు కథనాలు పేర్కొంటున్నాయి. భద్రత, వ్యక్తిగత గోప్యత వంటి అంశాలను ఇందుకు కారణాలుగా చూపినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో వైఎస్ విజయమ్మ కూడా జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించినట్లు వార్తలు రావడంతో వివాదం మరింత విస్తృతమైంది.అయితే, ఈ పరిణామాలపై కుటుంబ సభ్యుల నుంచి వెలువడే అధికారిక వివరణలు, వాస్తవ పరిస్థితులు పూర్తిగా స్పష్టమయ్యే వరకు ప్రచారంలో ఉన్న అంశాలను నిర్ధారిత వాస్తవాలుగా చూడలేం. అయినప్పటికీ, ఈ వివాదం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా చంద్రబాబు చేసిన 'కంస మామ' వ్యాఖ్య ఈ వ్యవహారానికి రాజకీయ రంగు పులిమింది. జగన్‌ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకున్న ఈ వ్యాఖ్య సామాజిక మాధ్యమాల్లోనూ చర్చనీయాంశమైంది.జగన్ రాజకీయ ప్రస్థానంలో షర్మిల పాత్రను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభ దశలో కీలకంగా భావిస్తారు. పార్టీ బలోపేతం కోసం ఆమె రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి ప్రజల్లోకి వెళ్లారు. జగన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. కుటుంబం, రాజకీయాలు రెండింటిలోనూ ఒకప్పుడు కనిపించిన ఈ అనుబంధం ఇప్పుడు తీవ్ర విభేదాల కారణంగా చర్చకు వస్తోంది.కాలక్రమేణా జగన్, షర్మిల మధ్య రాజకీయ విభేదాలు పెరిగాయి. షర్మిల కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టడం, ఏపీ రాజకీయాల్లో జగన్‌కు వ్యతిరేకంగా తన స్వరాన్ని వినిపించడం ఈ దూరాన్ని మరింత పెంచిన పరిణామాలుగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.ఇప్పుడు కుటుంబ ఆస్తులు, వాటి వినియోగం వంటి అంశాలు కూడా వివాదంలోకి రావడంతో ఈ వ్యవహారం రాజకీయాలకు అతీతంగా కుటుంబ సంబంధాలపైనా ప్రభావం చూపుతోంది. ఆస్తులకు సంబంధించిన వివాదాలు న్యాయపరమైన వేదికలకు చేరినట్లు వచ్చిన వార్తలు ఈ సమస్య ఎంత సంక్లిష్టంగా మారిందో తెలియజేస్తున్నాయి.ప్రజల కోసం పోరాడే నాయకుడిగా, రాజకీయ ప్రత్యర్థులను ధీటుగా ఎదుర్కొనే వ్యక్తిగా



జగన్ తన రాజకీయ ప్రతిష్ఠను నిర్మించుకున్నారు. అయితే, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వివాదాలు పదేపదే బహిరంగ చర్చకు రావడం ఆయన ప్రత్యర్థులకు విమర్శలు చేసేందుకు అవకాశం కల్పిస్తోంది. ముఖ్యంగా కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు రాజకీయ వేదికలపై ప్రస్తావనకు రావడం ప్రజల్లో భిన్నమైన అభిప్రాయాలకు దారితీయవచ్చు.చంద్రబాబు నాయుడు ఈ వివాదాన్ని జగన్‌పై రాజకీయ విమర్శలకు ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా రాజకీయాల్లో విధానాలు, పాలన, అభివృద్ధి, ప్రజా సమస్యలే ప్రధాన చర్చాంశాలుగా ఉండాలి. కానీ వ్యక్తిగత, కుటుంబ వివాదాలు తెరపైకి వచ్చినప్పుడు రాజకీయ చర్చ దిశ మారే అవకాశం ఉంటుంది.జగన్‌పై ఇప్పటికే పలు రాజకీయ అంశాల్లో విమర్శలు చేస్తున్న కూటమి నేతలకు తాజా వివాదం మరో అస్త్రంగా మారే అవకాశం ఉంది. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలను ప్రస్తావిస్తూ జగన్ రాజకీయ ప్రతిష్ఠను ప్రశ్నించే ప్రయత్నాలు మరింత పెరగవచ్చు. అయితే, ఈ వివాదం వల్ల జగన్‌కు రాజకీయంగా ఎంత నష్టం జరుగుతుందన్నది ప్రజల స్పందన, తదుపరి పరిణామాలపై ఆధారపడి ఉంటుంది.మరోవైపు, వ్యక్తిగత కుటుంబ వ్యవహారాలను రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడంపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. వివాదానికి సంబంధించిన వాస్తవాలు పూర్తిగా వెల్లడికాకముందే రాజకీయ నిర్ణయాలకు రావడం సరికాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.యలహంక ప్యాలెస్ వ్యవహారం ఒక కుటుంబ వివాదంగా ప్రారంభమైనప్పటికీ, చంద్రబాబు వ్యాఖ్యలతో రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఒకప్పుడు జగన్‌కు అండగా నిలిచిన షర్మిలతో ఏర్పడిన దూరం, కుటుంబ ఆస్తులపై వివాదాలు, తాజాగా వెలుగులోకి వచ్చిన పెళ్లి వ్యవహారం కలిసి జగన్‌ను మరోసారి రాజకీయ చర్చ మధ్యలో నిలిపాయి. ఈ పరిణామాలు ఆయన ప్రజా ప్రతిష్ఠపై ఎలాంటి ప్రభావం చూపుతాయి? చంద్రబాబు విమర్శలు రాజకీయంగా ఎంతవరకు ఫలిస్తాయి? అన్నది రానున్న రోజుల్లో తేలనుంది.

నిలోఫర్‌లో కమీషన్ల దందా.. హెచ్ఏఎల్ నిధుల్లో గోల్‌మాల్



హైదరాబాద్,ఆసియాలోనే ప్రసిద్ధి గాంచిన నిలోఫర్ చిన్న పిల్లల ఆస్పత్రిలో అక్రమాల పరంపర ఒక్కొక్కటిగా వెలుగు చూస్తూనే ఉంది. 'దిశ' వరుస కథనాలతో కొనుగోళ్ల దందా, కాంట్రాక్ట్ సేవల అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ కమిటీని రంగంలోకి దించగా, తాజాగా హెచ్ఏఎల్ నిధుల వ్యవహారంలో జరిగిన కమీషన్ల బాగోతం వెలుగులోకి వచ్చింది. పేద చిన్నారుల ఆరోగ్య రక్షణ, అత్యాధునిక వైద్య సేవల విస్తరణ కోసం ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద మంజూరు చేసిన రూ. 20 కోట్ల నిధుల్లో.. వైద్య పరికరాల కొనుగోళ్ల పేరిట కోట్ల రూపాయల నిధులపై అక్రమార్కులు కన్నేసి కమీషన్లు పంచుకుంటున్నట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హెచ్ఏఎల్ కేటాయించిన రూ. 20 కోట్లలో రూ. 10 కోట్లతో నూతన బ్లాక్ భవన నిర్మాణం జరుగుతుండగా, మిగతా రూ. 10 కోట్లను పరికరాల కొనుగోలుకు నిర్దేశించారు. అయితే మొదటి దశలో గత అధికారి హయాంలో రూ. 4.50 కోట్ల కొనుగోళ్లపై మూడు సార్లు విచారణలు జరిపిన ప్రభుత్వం, ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కేవలం ఆయనను బదిలీ చేసి చేతులు దులుపుకుంది. రెండో దశలోనూ అదే దందా కొనసాగుతోంది.

ఆగని కమీషన్ల దందా..!

గత అధికారి బదిలీ అయినప్పటికీ ఆస్పత్రిలో అవినీతి జాఢ్యం మాత్రం ఆగలేదు. ప్రస్తుతం ఉన్న పాలకులు ఆ దందాను మరింత యథేచ్ఛగా కొనసాగించారు. పరిపాలనను గాడిలో పెట్టాల్సిన ఉన్నతాధికారి తీవ్రమైన మెతక వైఖరి ప్రదర్శిస్తుండటం కొనుగోళ్ల విభాగంలోని ఓ కీలక మహిళా అధికారిణికి వరంగా మారింది. ఈ అధికారిణి ఆధ్వర్యంలో రెండో దశ కింద మరో రూ. 4.75 కోట్ల విలువైన పరికరాల కొనుగోళ్లు చేపట్టారు. నిబంధనల ప్రకారం రాష్ట్ర స్థాయి రేట్ కాంట్రాక్ట్ లేదా పారదర్శక ఈ-టెండర్ ప్రక్రియ చేపట్టాల్సింది పోయి, ప్రైవేటు సరఫరాదారుల నుంచి దాదాపు 15 శాతం వరకు కమీషన్లు ముట్టజెప్పుకుని ఆర్డర్లు కట్టబెట్టినట్లు ఆస్పత్రి వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. మార్కెట్ ధర తో సంబంధం లేకుండా అత్యధిక రేట్లకు కొనుగోలు చేసి, కమీషన్ల పంపకాలతో ఖజానాకు భారీగా గండికొట్టారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ కొనుగోళ్ల నోట్ ఫైళ్లు, మంజూరు ప్రక్రియపై సమగ్ర ఆడిట్ నిర్వహిస్తే ప్రస్తుత అధికారుల అసలు బండారం బయటపడుతుందని ఆసుపత్రి వర్గాలే స్పష్టం చేస్తున్నాయి.

నేటికీ డా. ఆనంద్ నేమ్ బోర్డే..!

నిలోఫర్ ఆస్పత్రిలో గత అధికారులతో ప్రస్తుత యంత్రాంగానికి ఉన్న విడదీయరాని అనుబంధానికి ఆస్పత్రిలో ఓ కార్యాలయ గది వద్ద ఉన్న నేమ్ బోర్డే సజీవ సాక్ష్యం గా నిలుస్తోంది. గతంలో ఇక్కడ సివిల్ సర్జన్ ఆర్ఎంవో గా పని చేసి, అనేక అక్రమాల్లో కీలకంగా వ్యవహరించి డిప్యుటేషన్‌పై మేడ్చల్ మల్కాజిగిరి డీఎంఅండ్ హెచ్ఓగా జులైలోనే బదిలీపై వెళ్లిన డా. ఆనంద్ నేమ్ బోర్డును ఆస్పత్రి యంత్రాంగం ఇప్పటివరకు తొలగించకపోవడం విస్మయానికి గురి చేస్తోంది. ఆయన వెళ్లిపోయి నెలలు గడుస్తున్నా, సదరు నేమ్ బోర్డు అలాగే ఉండటం చూస్తుంటే, ఆయన ఇంకా ఆస్పత్రి వ్యవహారాలను తెరవెనుక నుంచి నడిపిస్తున్నారా లేక ప్రస్తుత అధికారులు ఆయనను మర్చిపోలేకపోతున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, గతంలో జరిగిన రూ. 4.50 కోట్ల విచారణ నివేదికలను బయటపెట్టడం తో పాటు, ప్రస్తుతం జరిగిన రూ. 4.75 కోట్ల కొనుగోళ్ల కమీషన్ల దందా పై విజిలెన్స్ విచారణ జరిపించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

Edited, Printed, Published & owned by KOTAGIRI CHANDRA SHEKAR, Published From, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001, Printed at KOTAGIRI GRAPHICS & KOTAGIRI OFFSET PRINTER, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001. Editor: KOTAGIRI CHANDRA SHEKAR, RNINo. TELTEL/2022/86880, Cell:9440164140